
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




శుక్రవారం నవంబర్ 28 2025 | సంపుటి :03 | సంచిక :148 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## దివ్యాంగులకూ..

### ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!



2లో

## - సుప్రీం కోర్టు

### ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలిగా..!

**సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్ పై ఎవరో ఒకరు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానళ్లు**

2లో

## ఆధార్ కార్డు

### పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? పేజి 2లో

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా

### తెలంగాణ రైజింగ్-2047 పాలసీ: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్‌లో కనిపించాలన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 3 రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ , పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ , రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా విభజించుకోవాలని సూచించారు. ఈ మూడు రీజియన్లలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి చేయాలో డాక్యుమెంట్‌లో పొందుపరచాలన్నారు. వాస్తవిక దృక్పథం కనిపించేలా డిజైన్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి లక్ష్యంగా అందరికీ సమాన అవకాశాలు, సమీకృత అభివృద్ధే లక్ష్యంగా రానున్న 22 ఏళ్లకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చెప్పారు. వైద్యం, విద్య, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్‌తో పాటు వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు , స్టార్టప్, MSMEలు, టూరిజం, ఎగుమతులు వంటి రంగాలు రానున్న రెండు దశాబ్దాల్లో ఆర్థిక వృద్ధికి కీలక రంగాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, సులభతర అనుమతులు , గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు రాష్ట్రాన్ని పెట్టుబడిదారుల మొదటి గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయన్నారు. ఈ బలాలే పునాదిగా మరింత పెట్టుబడులను ఆకర్షించే విధంగా విజన్ డాక్యుమెంట్ ఉండాలని సీఎం సూచించారు.

మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్‌లో 2,959 చెరువులు, పార్కులు, అటవీ ప్రాంతాలను వాటి పూర్వ స్థితికి తీసుకురావడంతో పాటు.. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన రోడ్లు, సౌర విద్యుత్ వెలుగులతో విలేజ్ 2.0 లక్ష్యంతో పనిచేసేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు, హై-స్పీడ్ మొబిలిటీ కారిడార్లు, రీజినల్ రింగ్ రైల్, నాలుగు ఇండస్ట్రియల్ కారిడార్లు, 11 రేడియల్ రోడ్లు, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెంలలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును డాక్యుమెంట్‌లో వివరించనున్నట్లు తెలిపారు.

## బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన



2లో

## బెడిసి కొట్టిన వీరన్న స్కెచ్.. నిందితులను పట్టించిన బొలెరో



2లో

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసు.. తితిదే జీఎం సుబ్రహ్మణ్యం అరెస్ట్



తిరుపతి: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో మరో వ్యక్తిని సీబీఐ నేతృత్వంలోని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 10కి చేరింది. నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు, వారికి సహకరించిన వ్యాపారులను మాత్రమే ఇప్పటి వరకు అరెస్టు చేసిన సిట్.. తాజాగా తితిదే కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ నేతృత్వంలోని సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. తిరుపతి రుయా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం సుబ్రహ్మణ్యంను నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు సమాచారం.

## కేటీఆర్ చెబుతున్నట్లు..

### బీసీల రిజర్వేషన్లు ఎక్కడా తగ్గలేదు: మంత్రి సీతక్క



హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్ చెబుతున్నట్లు బీసీల రిజర్వేషన్లు ఎక్కడా తగ్గలేదని మంత్రి సీతక్క అన్నారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా కేటీఆర్ మారారని విమర్శించారు. సుప్రీం కోర్టు తీర్పు, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు రిజర్వేషన్లు ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లను గతంలో భారత రాష్ట్ర సమితినే తగ్గించిందని ఆరోపించారు. "2014 ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. కానీ, భారాస దీన్ని 34 నుంచి 22 శాతానికి తగ్గించింది. బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తుందో.. లేదో ఆ పార్టీ చెప్పాలి" అని మంత్రి సీతక్క అన్నారు.

## కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు:



2లో

*హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.*


## విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి: యనమల



అమరావతి: విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు.

## దిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్..

### డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై దాడులు



హైదరాబాద్: మాదకద్రవ్య రహిత తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తున్న ఈగల్ పోలీసులు భారీ ఆపరేషన్లు పూర్తి చేశారు. దిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. దిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో దిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి 100 మంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పేజి 2లో

## మొక్కజొన్న రైతుల కోసం ప్రత్యేక చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: మొక్కజొన్న రైతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు అంశంపై వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర సేకరణకు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి వెల్లడించారు. పౌల్ట్రీ, విత్తన, ఫార్మా సంస్థలు కొనుగోలును మరింత వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న సేకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించామని తెలిపారు. ఈ విడత 1.42 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయగా.. 8.18 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. పేజి 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు



# సంపాదకీయం

## రేపటి భారత్‌కు ఒక భావయోధుని బాట

ఇరవయో శతాబ్ది నవంబర్ 19, 2025న ముగిసింది. సోషలిస్టు భావజాలానికి చిరిగిపోయిన జెండా చిహ్నం లాంటి సచ్చిదానంద్ సిన్హా ఆ రోజున కన్నుమూశారు. ఆయన మరణం ఇరవయో శతాబ్దికి ముగింపు అని నేను సునిశ్చితంగా విశ్వసిస్తున్నాను. అవును, ఒక శకం ముగిసింది. పట్టభద్రుడు కూడా కాని సచ్చిదా జీ మేధా దిగ్గజంగా ప్రభవించారు. మానవుడు నిర్మించిన, నిర్మిస్తోన్న సమస్త చరిత్రను సాధికారంగా వివరించగల వివేకశీలి, అంతఃప్రేరణతో ఒక సమున్నత లక్ష్య సాధనకు అంకితమైన ఆలోచనాశీలి సచ్చిదా జీ. తాను విశ్వసించిన భావజాలానికి విశేష గౌరవాన్ని సమకూర్చి, ప్రజామోదాన్ని సాధించిన సోషలిస్టు ఆలోచనా యోధుడు సచ్చిదానంద్ సిన్హా, ఆయన నిష్క్రమణతో సోషలిస్టు భావజాల సంప్రదాయం కాలంలోకి జారిపోయింది. నాకు తెలిసిన సోషలిస్టు భావజాల ప్రాభవం అంతరించింది.సచ్చిదానంద్ సిన్హా లాంటి ఆలోచనా యోధుడి మరణాన్ని మేధా ప్రపంచం పట్టించుకోకపోవడం ఈ కాలం లక్షణమేమో?! విద్యా ప్రపంచంలో ఇప్పుడు ప్రభావశీలురుగా ఉన్నవారెవరూ బహుశా, సచ్చిదా జీ గురించి విని ఉండకపోవచ్చు. ఇక మీడియా ప్రతినిధులు కూడా అందుకు భిన్నమైనవారు కాదు. పట్నా నుంచి వెలువడే హిందీ దినపత్రిక 'ప్రభాత్ ఖబర్', న్యూఢిల్లీ నుంచి వెలువడే 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో మాత్రమే ఆయన మరణ వార్త వచ్చింది. సమాజం బాగు కోసం శ్రమించిన కొంతమంది ఆలోచనాపరులను విస్మృతులను చేసిన కారణాలు సచ్చిదా జీ విషయంలో వర్తించవు. చాలా మంది క్రియాశీలురు అయిన ఆలోచనాపరుల వలే కాకుండా సచ్చిదా జీ విస్తృతంగా రచనా వ్యాసంగం చేశారు. ఆరు దశాబ్దాల ప్రజా జీవితంలో ఆయన రెండు డజన్లకు పైగా పుస్తకాలు, వందలాది వ్యాసాలు రాశారు. చాలా మంది సోషలిస్టుల వలే సచ్చిదా జీ కూడా ఆంగ్ల భాషను వ్యతిరేకించలేదు. తన రచనా వ్యాసంగం తొలి కాలంలో చాలా పుస్తకాలు, వ్యాసాలు ఇంగ్లీష్‌లోనే రాశారు. 'సోషలిజం అండ్ పవర్', 'ది ఇంటర్నల్ కాలనీ', 'ది బిటర్ హార్వెస్ట్', 'ది క్యాస్ట్ సిస్టమ్' 'కేయాస్ అండ్ క్రియేషన్' మొదలైన ఆయన ఆంగ్ల రచనలు భారతీయ సోషలిస్టు భావ జగత్తులో సుప్రసిద్ధమైనవి. ఆయన ప్రతి పుస్తకమూ సంబంధిత అంశాన్ని లోతుగా పరిశోధించి, స్థిరపడిన నమ్మకాలను నిశితంగా ప్రశ్నించింది. కొత్త ఆలోచనలను ప్రేరేపించింది. ఎనిమిది సంపుటాల 'సచ్చిదానంద్ సిన్హా రచనావళి' పేరిట ఆయన రచనలు ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్నాయి. ఆయన మౌలిక చింతకుడు. అసంపూర్ణంగా మిగిలిపోయిన మార్క్స్ 'పెట్టుబడి' గ్రంథం నాల్గవ భాగం గురించి 1950ల్లోనే సచ్చిదా జీ చాలా నిశితంగా, విపులంగా రాశారు. సమాజ భావి పునర్నిర్మాణానికి ఒక ప్రణాళికను ఆయన వెలయించారు. సౌందర్యశాస్త్రంలో కొత్త భావాలను ప్రతిపాదించారు. ఆయన వలే విస్తృతంగా వివిధ అంశాలపై రాసిన వ్యక్తి మరెవరైనా విద్యా ప్రపంచంలో ప్రముఖుడుగా వెలుగొందేవారు. అయితే సచ్చిదా జీకి అటువంటి ప్రఖ్యాతి లభించలేదు.

ఆ అనామకత్వానికి పాక్షిక కారణం ఆయన అసాధారణ జీవనయానమే. బిహార్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో సచ్చిదా జీ జన్మించారు. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో ఆయన రాజకీయ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ క్రియాశీలత ఆయన్ను సోషలిస్టు ఉద్యమంలోకి తీసుకువెళ్లింది. ఫలితంగా ఆయన తన కళాశాల విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పవలసి వచ్చింది. బీఎస్సీ మొదటి సంవత్సరంలోనే ఆయన తన చదువును నిలిపివేశారు. ఇప్పుడు జార?ండ్ రాష్ట్రంగా ఉన్న ప్రాంతాలలోని గని కార్మికుల మధ్య పనిచేయాలని సోషలిస్టు పార్టీ సచ్చిదా జీని ఆదేశించింది. అక్కడ ఆయన కార్యదక్షతను గమనించిన పార్టీ నాయకత్వం ముంబైలో రైల్వే, ఓడరేవు కార్మికులను సంఘటితం చేసే బాధ్యతను అప్పగించింది (బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సొంత తాతయ్య మంత్రిగా ఉండగా సచ్చిదానంద్ సిన్హా ముంబైలో రైల్వే కార్మికుడుగా ఉన్నారు). ప్రథమ సార్వత్రిక ఎన్నికల (1952)లో ముంబైలో డాక్టర్ అంబేడ్కర్ తరఫున ఎన్నికల ప్రచారంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ముంబైలో ఆయన రాజకీయ విద్యాభ్యాసం పరిపూర్ణమయింది. పార్టీ కార్యాలయంలోని గ్రంథాలయాన్ని అందుకు ఆయన పూర్తిగా వినియోగించుకున్నారు. సాయంకాలం అధ్యయన శిబిరాలలో పాల్గొనేవారు. ఫ్రెంచ్, జర్మన్ భాషలను కూడా నేర్చుకున్నారు. సచ్చిదా జీ తొలి వ్యాసాలలోని మేధా నైశిత్యాన్ని గమనించిన రామ్‌మనోహర్ లోహియా తన మ్యాగజైన్ 'మ్యాన్ కైండ్' సంపాదకవర్గంలో చేరాలని సచ్చిదా జీని ఆహ్వానించారు. మేధావి అయిన సచ్చిదా జీ రాజకీయ కార్యకర్తగానే ఉండిపోయారు. పార్టీ పదవులకు సైతం ఆరాటపడలేదు. భావాలనే తన రాజకీయాలకు ప్రధాన ఆలంబనగా చేసుకున్నారు. ఢిల్లీలో రెండు దశాబ్దాలు గడిపిన అనంతరం స్వస్థలమైన ముజాఫర్‌నగర్ జిల్లాలోని మనికా గ్రామానికి తిరిగివచ్చి తన జీవితంలో చివరి నాలుగు దశాబ్దాలు అక్కడే ఉండిపోయారు. పదవులు, అవార్డులు, ఫెలోషిప్‌లకు ఆయన ఆరాటపడలేదు. చాలా కొద్ది మంది సోషలిస్టు కార్యకర్తలు, హిందీ రచయితలకు మినహా సచ్చిదాజీ మేధా ప్రపంచానికి బయటి మనిషిగానే ఉండిపోయారు. విశ్వవిద్యాలయాలలో కమ్యూనిస్టులకు ఉన్నట్టుగా సోషలిస్టులకు పలుకుబడి లేదు ఈ కారణంగానే ఆయన మేధా కృషి గుర్తింపునకు నోచుకోలేకపోయింది. తనకు రావలసిన పేరు ప్రఖ్యాతులు రానందుకు సచ్చిదా జీకి ఎటువంటి పట్టింపూ లేదు. అయితే ఆలోచనల ప్రపంచానికి ఆయన భావాల ఉపయుక్తత అపారంగా ఉన్నది. ఈ సత్యాన్ని గుర్తించడమే సచ్చిదా జీకి సముచిత నివాళి అవుతుంది.

సామాజిక ఒంటరితనం (భావసారూప్యత ఉన్న వ్యక్తుల నుంచి కూడా వేరుగా ఉండవలసిరావడం) కంటే కూడా మేథోపరమైన ఒంటరితనమే (ఆలోచనాశీలుర ప్రపంచపు ఆచారాలు, ఆనవాయితీలు అనుసరించకపోవడం అంచనాలపైన విముఖత చూపడంతో ఎదురైన ప్రతికూలతలు) సచ్చిదా జీ ఉపేక్షితులై విస్మృతుడు అయ్యేందుకు దారితీసింది. నిర్దిష్ట, ప్రత్యేక ఆసక్తులు, నైపుణ్యాల ఆధారిత విద్యా ప్రపంచ క్రమశిక్షణ సరిహద్దులకు కట్టుబడి ఉండేందుకు ఆయన నిరాకరించారు. మానవీయ, సామాజిక శాస్త్రాలలోనే కాదు, భాషా సాహిత్యాలు, లలిత కళలలో కూడా ఆయనకు అపారమైన ఆసక్తి ఉన్నది. పలు విషయాలను ప్రగాఢంగా అధ్యయనం చేశారు. రాజకీయ ప్రాధాన్యాల ప్రాతిపదికన వివిధ విషయాలను లోతుగా పరిశోధించారు. ఆయన మేథో కృషి పుస్తకాలు, వ్యాసాల రచనకే పరిమితం కాదు. రాజకీయ కార్యకర్తల శిక్షణకు కరపత్రాలు, చిన్న పుస్తకాలు రాశారు. పార్టీ దైనందిన కార్యకలాపాలకు సంబంధించిన పత్రిక ప్రకటనలు కూడా ఆయనే రాసేవారు. బాలల కోసం పాటలు కూడా రాసిన సాహిత్యకుడు సచ్చిదానంద్ సిన్హా. ఆయన రచనలు సమగ్రమైన అవగాహనతో ఉంటాయి. నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించే అంతఃప్రేరణతో ఉంటాయి. ఆయన వచనం సరళంగా, సుబోధకంగా ఉంటుంది. ప్రత్యేక పరిభాష, ఊత పదాలను ఆయన ఉపయోగించరు. సందేశం సూటిగా, స్పష్టంగా ఉంటుంది. రాజకీయ కార్యకర్తలు, వివేచనాశీలురు అయిన పౌరులే సచ్చిదాజీ రచనల ప్రధాన పాఠకులు. ఆలోచన%-% ఆచరణ మధ్య వారధి నిర్మించేందుకు ఆయన రచనలు స్ఫూర్తినిస్తాయి.సచ్చిదా జీ తన సొంత మేధా అజెండాను నిర్దేశించుకుని దానికి నిబద్ధమయ్యారు. అయితేనేం తన సమకాలికులను అమితంగా ప్రభావితం చేసిన మేధా చర్చల ప్రధాన అంశాలను ఆయన ముందుగానే సూచించారు. 'అంతర్గత వలసవాదం' (ఇంటర్నల్ కలోనియలిజం)పై ఆయన సిద్ధాంతం 1960లలో లాటిన్ అమెరికాలో ప్రభవించిన 'పరాధీన' (డిపెండెన్సీ) ఆలోచనా విధానాన్ని (సంపన్న, పేద దేశాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో రెండవ ప్రపంచ యుద్ధానంతరం అనుసరించిన అభివృద్ధి నమూనాల వైఫల్యానికి ప్రతిస్పందనగా ఇది మొదలయింది) ప్రతిపాదించింది. 1990ల్లో సంకీర్ణ ప్రభుత్వాలు అధికారానికి రాకపూర్వమే అధికార పీఠాల స్వరూపంగా రాజకీయ పార్టీల సంకీర్ణాలను ఆయన సమర్థించారు. కులం, రిజర్వేషన్లు విద్యా జగత్తులో అధ్యయన, పరిశోధనాంశాలుగా ప్రాధాన్యం పొందకముందే సచ్చిదా జీ ఆ విషయాలపై తన దృష్టిని కేంద్రీకరించారు. అభివృద్ధికి పరిమితులు ఉన్నాయని, పర్యావరణ విధ్వంసానికి అది దారితీస్తుందనే సత్యాలను ప్రపంచం గ్రహించకముందే ఆయన వాటి గురించి విస్పష్టంగా మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాహిత మేధావుల ప్రభావశీలంగా చర్చిస్తున్న వివిధ అంశాలపై తాను ప్రతిస్పందించవలసిన అవసరముందని ఆయన భావించలేదు. వర్తమాన భారతదేశానికి అవసరమైన విస్తృత రాజకీయ చింతనాపరులకు సచ్చిదా జీ నిస్సందేహంగా ఒక ఆదర్శప్రాయుడు.

## బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమెన్ దేశం నామకరణం చేసినట్లు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులుతోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను ట్రింకోమలీ(శ్రీలంక)కి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బెడిసి కొట్టిన వీరన్న స్కెచ్.. నిందితులను పట్టించిన బొలెరో

మొదటి పేజీ తరువాయి

కేసు వివరాలను వెల్లడిస్తున్న గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

కృష్ణవేణి చౌక్ (గద్వాల): బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్య అని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధారించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది.

కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశపూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు.

ప్రత్యేకంగా తయారు చేయించిన బంపర్

హత్య కోసం బొలెరో వాహనానికి ప్రత్యేకంగా డిజైన్..

ఇది ప్రమాదం కాదని, రూ.25లక్షల సుపారీ కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధారించారు. హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని తేల్చారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్‌తో రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమపైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించారు.

అందుకోసం కర్నూలు ఆటోనగర్‌లో బొలెరోకు ప్రత్యేకంగా బంపర్ తయారు చేయించారు. ఢీ కొడితే ఎదుటి వ్యక్తి అక్కడికక్కడే మరణించేలా, అదే సమయంలో వాహనానికి, అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు. నాలుగుసార్లు హత్యాయత్నం చేసినా.. పరిస్థితులు అనుకూలించలేదు. ఈ నెల 21న అదునుచూసి జాంపల్లి బస్టాండ్‌కు సమీపంలో చిన్నభీమ రాయుడు బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. చనిపోయాడని నిర్ధారించుకునే వరకూ బైక్ సహా ఈడ్చుకెళ్లారు. బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు తీగ లాగితే డొంక కదిలింది.

**మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులు?**

జోగులాంబ గద్వాల జిల్లాలో సంచలనం రేపిన ఈ కేసులో మిల్లు వీరన్న సహా 10మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. హత్య చేసేందుకు వినియోగించిన బొలెరో, నాలుగు కార్లు, రెండు బైకులు, 11 సెల్‌ఫోన్లు, 13 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సుపారీ కింద రూ.25 లక్షలకు ఒప్పందం కుదరగా.. రూ.8 లక్షలు ముందుగానే ఇచ్చారు. మరో రూ.8.5 లక్షలు డ్రా చేసి నిందితులంతా వెళ్తుండగా పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. వారి నుంచి ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఐదుగురు గద్వాల జిల్లా వాసులు కాగా.. మిగిలిన నిందితులు కర్నూలుకు చెందిన వాళ్లు. వీరిలో కొందరిపై కేటీ దొడ్డి మండలంలో కేసులు నమోదై ఉన్నాయి. గతంలో మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులున్నాయి. అవి కూడా ప్రమాదాలా? లేక ఉద్దేశపూర్వకంగా చేసిన ఘటనలా? అనేది విచారణ జరపనున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు.

## విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి: యనమల

మొదటి పేజీ తరువాయి

కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

## ఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్..

మొదటి పేజీ తరువాయి



గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది.

# దివ్యాంగులకూ.. ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!

మొదటి పేజీ తరువాయి

దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది.

ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణత (ఎస్ఎంఏ)తో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడారు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పారు.

రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై వారిని కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం వంటి కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరు? అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవం, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.ం

## ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలిగా..!

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఆన్‌లైన్ కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్ పై ఎవరో ఒకరు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానళ్లు ప్రారంభించి.. ఆ తర్వాత బాధ్యతారాహిత్యంగా ఉండటం వింతగా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారం గురించి ప్రశ్నించి ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన కేసుపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. "ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన సమస్య కాదు. సామాజిక మాధ్యమాల్లో యూజర్లు జనరేట్ చేస్తోన్న కంటెంట్‌లోని లోపాలు ఎత్తిచూపుతోంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అనేది ఓ అమూల్యమైన హక్కు అయితే దాన్ని వక్రీకరించడం సరికాదు" అని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. "ఇది అసలు సమస్య. 'నేను సొంతంగా ఓ ఛానల్‌ను క్రియేట్ చేశాను. అందువల్ల ఎవరికీ జవాబుదారీగా ఉండను' అన్న సంకేతాలు వెళుతున్నాయి. ఇది సరికాదు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "దేశ వ్యతిరేక కంటెంట్ ఉన్నప్పుడు.. క్రియేటర్ దానికి బాధ్యత వహిస్తారా? ఇలాంటి సందర్భాల్లో ప్రతిస్పందించేందుకు సమయం ఉండట్లేదు. అసభ్యకర కంటెంట్‌ను అప్‌లోడ్ చేసినప్పుడు.. అధికారులు చర్యలు తీసుకునేలోపే అది వైరల్‌గా మారుతుంది. లక్షల మంది దాన్ని వీక్షిస్తున్నారు. అలాంటప్పుడు దీన్ని ఎలా నియంత్రిస్తారు?" అని ధర్మాసనం ప్రశ్నించింది.

ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పుడు ఎందుకు ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. వినియోగదారులు సృష్టించిన సోషల్ మీడియా కంటెంట్‌ను నియంత్రించేలా నిబంధనలను తీసుకురావడానికి కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

## ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

మొదటి పేజీ తరువాయి

అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో 'సర్' కసరత్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పౌరసత్వానికి ఆధార్ ప్రూఫ్ కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఈసీకి ఉందని తేల్చి చెప్పింది.

కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.

## కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని.. దాన్ని సంక్షేమం, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని వివరించారు.

" ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణ పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి. ఇంకా మంజూరు చేయని, నిర్మాణం జరగని విద్యుత్ ప్లాంట్‌లో అవినీతి ఎలా జరుగుతుంది?" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందని భారత రాష్ట్రసమితి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం నవంబర్ 28 2025

# ప్రైవేటీకరణతో కోట్లు దండుకునే ప్రయత్నం: పోతుల ప్రసాద్ రెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/పందలపాక)**
గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఒక్క వైద్య కళాశాలను కూడా తీసుకురాలేదని వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా 17 వైద్య కళాశాలలు తీసుకువస్తే చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసి కోట్ల రూపాయలు దండుకునే ప్రయత్నం చేస్తుందని బిక్కవోలు మండల వైయస్సార్సీపి కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి) అన్నారు. గురువారం బిక్కవోలు మండలం పందలపాకలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుజ్జి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన వైద్య కళాశాలలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సత్తి హరి ప్రసాద్ రెడ్డి, కర్రి ఇస్రా రెడ్డి, బొడ్డు ముత్యాలరావు, తమలంపూడి వెంకటరెడ్డి, రొంగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం పునాది...

**- బీజేపీ సీనియర్ నేత కంచి మహేందర్**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి మహానుభావునికి నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకి అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారి ఎన్నికల వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఒకరోజు దీక్ష చేపట్టారు. దీక్ష ప్రాంగణానికి పోలీసులు విచ్చేసి, శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసులు స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకొని, నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, డా. కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి,నాయకులు జి. రమేష్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ అలంకార్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ లో నూతనంగా ప్రారంభమైన గుడివాడ అలంకార్ రెస్టారెంట్ యజమాని మిన్ను ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని మిన్నుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా
ప్రేమకుమార్ ని నిర్వాహకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు... ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కెపిహెచ్బి కాలనీలోని 15వ ఫేస్ సత్యయల్లిట్ లో శ్రీ సుబ్రమణ్య శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన సాయి మణికంఠ భజన భృంద వారిచే నిర్వహించిన అయ్యప్పనామ సంకీర్తన కార్యక్రమమునకు సురేంద్ర స్వామి,సిదర్ధరావు స్వామి, శ్రీ రామ్ మూర్తి స్వామి, పవన్ రవి కళ్యాణ్ స్వామి ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని పూజ కార్యక్రమాని ప్రారంభించారు. ఆనంతరం గురు స్వామి ప్రేమ కుమార్ ని పూల మాలవేసి, శాలువ వేసి సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేభోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అశ్వరావుపేట మండల సమితి

**-ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇవ్వడంతో దీక్ష విరమణ**
**- 10వ రోజుకు చేరిన నిరసన దీక్ష**
**-కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మార్వో స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో నిరసన దీక్ష తాత్కాలిక విరమణ**
**-ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మరల నిరసన దీక్షకు సిద్ధం**
**- సిపిఐ**



ప్రభుత్వం, అధికారులు, పోలీసులు సర్వేనెంబర్ 1228లో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చేసిన దుర్మార్గపు చర్యకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన దీక్ష పదవ రోజుకు చేరింది. సిపిఐ, పేద ప్రజలు చేస్తున్న నిరసన దీక్షకు స్పందిస్తూ నిన్న అశ్వారావుపేట ఎమ్మార్వో ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయం విధితమే. అదేవిధంగా ఈరోజు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే నష్టపోయిన పేద ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలం, ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన దీక్ష విరమించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ బాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్,నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం నిరసన దీక్ష చేస్తున్న ప్రజలకు పానీయం తాగించి దీక్ష ను విరమింప చేశారు. జిల్లా కార్యదర్శి షాబీర్ భాష మాట్లాడుతూ వారు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరస్తారని ఆశిస్తున్నామని, నష్టపోయిన పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. అర్హులైన పేద వాళ్ళకి అందరికీ ఇళ్ల స్థలం ఇల్లు కేటాయిస్తే సిపిఐ పార్టీగా సంతోషిస్తామని, లేదంటే పేద ప్రజలకు అన్యాయం జరిగితే వారికి న్యాయం చేయడానికి పోరాటాలకి సిద్ధంగా ఎల్లప్పుడూ ఉంటామని ఆయన అన్నారు.సిపిఐ సీనియర్ నాయకులు, ఉద్యమ నేత కామ్రేడ్ పోటు ప్రసాద్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించాయి. కామ్రేడ్ పోటు ప్రసాద్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివణీ, వారిని స్ఫూర్తిగా తీసుకొని యువతరం ముందుకు నడవాలని జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ భాష అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గనిన రామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సహాయ కార్యదర్శులు బలరాం, జాకీర్, జోగిరాజు, సిపిఐ నాయకులు రిజ్వానా, సిపిఐ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బాధిత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కు అభినందనల వెలువ....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మేడ్చల్ మల్కాజ్గిరి డీసీసీ నూతన అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని పిసిసి సభ్యులు అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలియజేశారు. వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని పార్టీ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ ప్రతిష్ఠమైన ప్రజా వ్యూహాలతో ముందకెళ్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కెపిహెచ్బి డివిజన్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ వేణి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, ఐఎన్ టియూసి నాయకులు నరసింహా యాదవ్, ఏఎంసీ డైరెక్టర్



అరుణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకన్న, తూము కొండల్, జిబిన్, పవన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అందించే సంక్షేమం అభివృద్ధిని ప్రతి ఓటరుకి వివరించాలి - ఎమ్మెల్యే జారె

**27.11.2025 - గురువారం**
రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 11, 14, 17 తేదీలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పార్టీ శ్రేణులు సమగ్ర వ్యూహంతో ముందుకు సాగాలని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు సూచించారు ములకలపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న గారితో కలసి సమీక్ష నిర్వహించారు అలాగే అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు గ్రామస్థాయిలో పార్టీ బలపడేందుకు ప్రతి



కార్యకర్త ఓటరు వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు వివరించాలన్నారు అభ్యర్థుల ఎంపిక నుండి పోలింగ్ డే వరకు ప్రతి దశలో సమన్వయం ఉండే విధంగా బూత్ వారీ కమిటీలను మరింత శక్తివంతంగా తయారు చేయాలని సూచించారు గ్రామ స్థాయి సమస్యలను కార్యాచరణ ప్రణాళికలో భాగం చేసుకొని



ప్రజల్లో నమ్మకం పెంపొందించాలన్నారు అంతర్గతంగా ఐక్యంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు సులభమవుతుందని ఆయన స్పష్టం చేశారు ఈ నేపథ్యంలో అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రానికి చెందిన వివిధ పార్టీల పలు కుటుంబాల వారు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు...

# బీసీల హక్కులను కాలరాస్తున్న బీజేపీ రేవంత్ సర్కార్ ...

**- సిందం శ్రీకాంత్**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు విద్యా ,ఉపాధి, కాంట్రాక్ట్, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి, ఉద్దేశపూర్వకంగానే రాజ్యాంగ సవరణ దిశగా ప్రయత్నాలు చేయకుండా చెల్లని జీవో ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూ బిసి వర్గాలని మోసం చేశారని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్ ఆరోపించారు.
ఇప్పుడు అది చాలా అన్నట్టుగా ఇంకొక అడుగు ముందుకు వేసి ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన నోటిఫికేషన్ లో ఇప్పుడు అమల్లో ఉన్నటువంటి 25 శాతం కోట అమలు చేయకుండా కేవలం 17.08 శాతం సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించి అన్యాయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పైసాచికంగా వ్యవహరిస్తుందని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.
బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న బీసీలనీ ముఖ్యమంత్రిని చేస్తాం, మేము పక్షపాతి అని సొంత డబ్బా కొట్టుకునే బిజెపి పార్టీ నోరు మెదపట్లేదని శ్రీకాంత్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఉన్న ఏమాత్రం ఉపయోగం లేదని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.
తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు న్యాయంగా రావాల్సిన కోటాను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రజలు సరియైన గుణపాఠం చెప్తారని సిద్ధం శ్రీకాంత్ హెచ్చరించారు.

# సమన్వయంతో పని చేస్తేనే అభ్యర్థుల విజయం తేలికవుతుంది - ఎమ్మెల్యే జారె



**27.11.2025 - గురువారం**
గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చే నెల 11, 14, 17 తేదీలలో జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ లక్ష్యంతో చంద్రుగొండ మండలంలోని %ా=% గార్డెన్స్ అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు
ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత



వేగవంతమవుతుందన్నారు నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు..

## నవంబర్ 25 సిక్కుల 9వ మత గురువు శ్రీ గురు తేగ్ బహదూర్ సాహెబ్జిజి 350వ శహిద్ దినోత్సవం





**దొంతి తెలుగు వెలుగు సికింద్రాబాద్**
నవంబర్ 25 సిక్కుల 9వ మత గురువు శ్రీ గురు తేగ్ బహదూర్ సాహెబ్జిజి 350వ శహిద్ దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది నిర్వహించిన రంగరంగుల నగర్ కీర్తన్ విశేషంగా ఆకట్టుకుంది. మానవ హక్కులు, మాత స్వేచ్ఛ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన గురు తెగ్ బహదూర్ సాహెబ్ జి మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహిస్తున్న నగర్ కీర్తనలు, విశాల్ కీర్తన దర్బార్లు భక్తులను ఆధ్యాత్మిక పర్వ పరవశ్యంలో ముంచెత్తియి గురుద్వారా సాహెబ్ సితాఫల్మండి సికింద్రాబాద్ ప్రబంధంక కమిటీ ఆధ్వర్యంలో, తెలంగాణలోని అన్ని గురుద్వారాల సహకారంతో నిర్వహించారు అనంత రాంనగర్ కీర్తన్ గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్ నుండి ప్రారంభమై క్లాక్ టవర్, సంగీత్ ఎక్స్ రోడ్స్, కీస్ హైస్కూల్, ఓలిఫాంట్ బ్రిడ్జ్, చిలకలగూడ,మైలార్గడ్డ సితాఫల్మండి వద్ద ముగిసింది. అనంతరం లంగర్ కార్యక్రమం నిర్వహించారు అలాగే 29వ తేదీన ఎన్టీఆర్ స్టేడియంలో రాత్రి 7:00 నుండి 10:30 వరకు నైట్ కీర్తన్ దర్బార్ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు గారు, టి. రామేశ్వర్ గారు, సిఐ అనుదీప్ గారు, హాజరయ్యారు, ఈ కార్యక్రమం నిర్వహించిన జి చంద్రశేఖర్ బిఆర్ఎస్ సీనియర్ లీడర్, సిక్ సోదరులని శాల్వాతో సన్మానించారు, చైర్మన్ హర్పాల్ సింగ్, చైర్మన్ కంచన్ సింగ్, ప్రెసిడెంట్ ప్రతాప్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ సింగ్, జనరల్ సెక్రెటరీ రంజిత్ సింగ్, జాయింట్ సెక్రెటరీ కోఆర్డినేటర్ జాగ్జిత్ సింగ్, ఎం రవి, మహాత్మ చారి, నవీన్ చారి, అస్గర్ అలీ, జియా బాయ్, కిరణ్, వినోద్, రాజు,బాలాజీ,పింకీ బాయ్, రేమాన్ బాయ్,తదితరులు పాల్గొన్నారు

## వైన్స్ నిర్వహణకు అడ్డుకట్ట వేసిన సర్వాల బస్తి

ముషీరాబాద్ సర్వాల బస్తి లో గత మూడు రోజులుగా గందరగోళం జరుగుతుంది.



ఇక్కడ స్థానిక ప్రజలు బస్తివాసులు బాపూజీ నగర్ చౌరస్తా దగ్గర్లో కొత్తగా మరొక వైన్స్ ఏర్పడుతుందని తెలిసి వారి యొక్క ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చౌరస్తాలో ముందు నుంచే ఒక వైన్స్ మరియు kallu కాంపౌండ్ విక్రయాలు జరుగుతుంది. ఇప్పుడు మరో కొత్త వైన్స్ రావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వైన్స్ పెట్టొద్దని గత మూడు రోజులుగా కాలనీవాసులు పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టడం జరిగింది. ఈ వైన్స్ పెట్టడం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది మరియు పాదచారులకు ముఖ్యంగా స్త్రీలు పిల్లలకు నరకయాతంగా మారుతుందని వారు వ్యక్తం చేశారు.
రాత్రికి రాత్రే ఆ వైన్స్ నిర్వాహకులు అక్రమంగా షెడ్లు నిర్మాణం చేసి అడ్డుకోవడానికి వచ్చిన స్థానికులపై అక్రమ కేసులు బనాయించారని స్థానికులు తెలుపుతున్నారు. స్థానిక కార్పొరేటర్ నవీన్ సుప్రియ గౌడ్ గారు మాట్లాడుతూ ఈ యొక్క అక్రమం షెడ్ మరియు వైన్స్ను వెంటనే తొలగించి మరో స్థలంలో పెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు లిఖితపూర్వకంగా ఎక్సైజ్ శాఖకు మరియు జిహెచ్ఎంసి శాఖకు వినతి పత్రం అందజేశారు.

# నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సత్కరించిన



## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్

**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 27,**
చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ నూతనంగా నియామకమైన మెహమ్మద్ ముజామిల్, కాషాబోయిన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
నూతనంగా నియమించబడిన డైరెక్టర్లు మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత, రైతుల శ్రేయస్సు, కొనుగోలు ప్రక్రియ సరళీకరణ, రైతు బంధు%–%రైతు సాధికారత పథకాల అమలు వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.
రైతులకు అందే సేవలను మరింత విస్తరించేందుకు డైరెక్టర్లు చురుకైన పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్, మండల్ యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థపై అన్నదాతలకు అవగాహన కార్యక్రమం



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 27**
రైతులకు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీవనోపాదులు పెంపొందించుటకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ అండగా ఉంటుందని ఏకలవ్య ఫౌండేషన్ హైదరాబాద్ ఎఫ్ పి ఓ ప్రాజెక్టు కోఆర్డినేటర్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం చేగుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ అవగాహన కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., అన్నదాతల ఆదాయం పెంపు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు క్రిమిసంహారక మందులు, వ్యవసాయ యంత్రాల కొనుగోళ్ళ కోసం సభ్యులకు తక్కువ వడ్డీకి రుణాల పంపిణీ మరియు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించేలా మార్కెట్ అనుసంధానం మొదలగు ప్రయోజనాలు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా సాధ్యపడుతుందని అన్నారు. అలాగే మెదక్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. చిన్న సన్నకారు రైతులను సాధికార పరచడంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత కిసాన్ రైతు సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి మద్ది లక్ష్మినర్సయ్య, కార్యదర్శి ఎ. దివాకర్, మండల కిసాన్ సంఘం అధ్యక్షుడు కె. భాస్కర్, సిరిగోజి రమేష్, ఉపాధ్యక్షుడు సాయి, సత్యనారాయణ, శ్రీను, నాగరాజు, నల్ల పోచయ్య, నర్సింహులు మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు హాజరయ్యారు.

## ఊటుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం..!

### ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేపట్టిన విద్యార్థులు పాల్గొన్న మండల విద్యాధికారి వెంకట్



**తెలుగు వెలుగు దోమ:నవంబర్ 27**
వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఊటుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో విద్యాబోధన చేపట్టారు. కార్యక్రమం లో భాగంగా మండల విద్యాధికారి వెంకట్ పాల్గొని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గా గౌతం, విద్యాధికారిగా గౌరీ , మండల విద్యాధికారిగా మానస, ప్రధానాచార్యులుగా అఖిల్ లు విధులు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ఎల్లయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ రాధ, ఉపాధ్యాయులు చంద్ర కళ , మనోహర,లక్ష్మీబాయి,నాగజ్యోతి, మంజుల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపల్లిలో కాంగ్రెస్ పార్టీకి షాక్




**తెలుగు వెలుగు గండేడ్: నవంబర్ 27**
నంచర్ల మాజీ ఎంపీటీసీ అడివయ్యతో పాటు బిఆర్ఎస్ పార్టీలో చేరిన 20 మంది దేశాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. గండిడ్ మండలం దేశాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో BRS పార్టీలో చేరడం జరిగింది. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్త అడుగులు వేయాలని, గ్రామాల BRS పార్టీ నాయకులకు మహేష్ రెడ్డి పిలుపును ఇచ్చరూ.

## నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్


**తెలుగు వెలుగు నవంబర్ 27**
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం ఉత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం, బిసి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ని స్పీకర్ గడ్డం ప్రసాద్ చాంబర్లో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. బుధవారం నవీన్ యాదవ్ ని ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. స్పీకర్ చాంబర్లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య, మంత్రులు శ్రీధర్ బాబు, అజహారుద్దీన్,నవీన్ యాదవ్ నాన్న చిన్న శ్రీశైలం యాదవ్ సమక్షంలో నవీన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడంజరిగింది. అనేకమంది ప్రజానీకం,అభిమానుల మధ్య ప్రమాణ స్వీకారం కు వెళ్లిన నవీన్ కుమార్ యాదవ్ అభిమానుల ఉద్దేశించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ నాపై విశ్వాసంతో, నమ్మకంగా
అత్యధిక భారీమెజార్టీతో గెలిపించి నందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు హృదయపూర్వక


## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**27.11.2025 – గురువారం**
అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామ వాస్తవ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు పల్లేల తరుణ్ తేజ గారి సోదరి పల్లేల పద్మావతి – వెంకటేశ్వరరావు (లేటు) దంపతుల కుమార్తె అలేఖ్య–ధరణ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆశీర్వదించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు...

## అశోక గార్డెన్స్ లో బొడ్డు వారి వివాహ వేడుకలకు హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి అశోక్ గార్డెన్స్‌లో ఘనంగా జరిగిన బొడ్డు వారి వివాహ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు విశాల్ ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా పాల్గొనీ, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం ఆనందసౌభాగ్యాలతో, సుఖశాంతులతో నిండు నూరేళ్లు పాటు కొనసాగాలని కొండేపల్లి ఆశీర్వదించారు.

## గరిగే వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
గరిగే వారి నూతన గృహప్రవేశ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతం ప్రత్యేక పూజ కార్యక్రమాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గరిగె శేఖర్ ముదిరాజ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ గృహప్రవేశం చేసిన శేఖర్ కుటుంబానికి అక్షయమైన శుభఫలితాలు ప్రసాదించాలని భగవంతునీ కోరుతూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, భక్తులతో రాజేశ్వరరావు సత్సంగం చేసి వారి అభినందనలు స్వీకరించారు. ఆహ్వానని స్వీకరించి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు.

## సీఎం ఆర్ ఎఫ్ పథకం పేదలకు వరం... పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ
పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తనకాంప్ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం నిరుపేదలకు సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, జిల్లా గణేష్, నరేష్, చిరుమర్తి రాజు, మంజుల, పద్మ, రాధాబాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో చెక్కు అందజేత

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి**




పిట్లం మండల కేంద్రంలో గురువారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఇద్దరు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇన్సూరెన్స్ దండగ కాదని, కుటుంబానికి అండా అని తెలిపారు. డీజీఎం సురేష్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి కచ్చితంగా ఇన్సూరెన్స్ ఉండాలని తెలిపారు. ఏరియా మేనేజర్ రాజు మాట్లాడుతూ.. పెద్ద కొడప్గల్ మండల కేంద్రానికి చెందిన గొండ మోహన్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేల్స్ ఆఫీసర్ రమేష్ గౌడ్ ద్వారా 21803 రూపాయలతో పాలసీ కొనుగోలు చేశారు. మోహన్ సుమారు 8 నెలలకే అకస్మాత్తుగా అనారోగ్యం కారణంతో మరణించగా నామిని తల్లి గొండా శాంతవ్వ బ్యాంకు ఖాతాలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి 4,29,510 రూపాయలు జమ చేశారు. అదేవిధంగా పిట్లం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన హరిజన్ రాములు 21803 పాలసీ కొనుగోలు చేసిన సుమారు ఆరు నెలలకు అనారోగ్యంతో మరణించగా నామిని హరిజన్ బాలామనికి 3,54,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం సురేష్, ఆర్ఎం శ్రీనివాస్, ఏరియా మేనేజర్ రాజు, సిబ్బంది, డిఓలు, ఎస్ఓలు పాల్గొన్నారు.

## ఓపెన్ పది, ఇంటర్ ప్రవేశాలకు ప్రత్యేక షెడ్యూలు

– పాల్వంచ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో అర్డినెంట్ గంగా కిషన్




**తెలుగు వెలుగు కామారెడ్డి.**
ఈ విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ పది, ఇంటర్ లలో ప్రవేశాలకు ప్రత్యేక షెడ్యూల్ ఈనెల 29 నుండి వచ్చే నెల 5 వరకు ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాల్వంచ స్టిడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సి గంగా కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏవైనా సమస్యలతో మధ్యలో బడి మానేసిన వారు 14 సం. వయస్సు కల్గి వుంటే పది పరీక్షలకు, పది పాసై రెగ్యులర్ గా ఇంటర్ చేయని వారు ఓపెన్ ఇంటర్ లలో ప్రవేశాలు పొందవచ్చని తెల్పారు. ఈ అవకాశం అపరాధ రుసుముతో, తరువాత పొడిగించే అవకాశం లేదు కావున ఇట్టి సువర్ణ అవకాశాన్ని సద్వినయోగం చేసుకుని పై చదువులకు, ఉద్యోగులు పదోన్నతుల కోసం అర్హత సాధించవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు పాఠశాలకు వచ్చి లేదా సెల్ నంబర్ 9493859898 కు సంప్రదించాలని కోరారు...

## గుండారం పాఠశాలలో బాలల పాట ఆవిష్కరణ..




**బెజ్జంకి, తెలుగు వెలుగు.**
విద్యతో పాటు వినూత్నమైన అంశాలతో విద్యార్థుల ఎదుగుదలకు పాటుపడాలని మండల విద్యాధికారి మహతీలక్ష్మీ అన్నారు. గురువారం గుండారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బాలల దినోత్సవం సందర్భంగా తీసిన బాలలం మేం బాలలం ఆడియో వీడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మహతీలక్ష్మీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులైన బాలల కోసం ఎంత చేసిన తక్కువే అనిపిస్తుందని అందు కొరకు పాటుపడుతున్న ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అన్నారు. చిన్నారులు చేసిన నృత్యం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో పాట రచయిత ఉండ్రాళ్ళ రాజేశం మాట్లాడుతూ కల్మషం లేని బాలల కోసం మరిన్ని రచనలు చేస్తానన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉండ్రాళ్ళ తిరుపతి, శ్రీనివాస్, రామంచ రవీందర్, చౌడరం తిరుపతి, రాజేందర్ ,తిరుమలేశ్, సంధ్యారాణి , అనిత, శిరీష,హరీష,శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండలంలో నామినేషన్ల స్వీకరణకు ఆరు క్లస్టర్లు

**బెజ్జంకి, తెలుగు వెలుగు. :**



గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో బెజ్జంకి మండల పరిధిలో నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఆరు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. నవంబర్ 30, డిసెంబర్ 1, 2 తేదీలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో కడవెర్గు ప్రవీణ్ తెలిపారు.

**క్లస్టర్ వారీగా గ్రామాలు ఇలా ఉన్నాయి:**
1,బెజ్జంకి క్లస్టర్: బెజ్జంకి, చిలాపూర్ పల్లి, పోతారం, కల్లేపల్లి
2 దాచారం క్లస్టర్: దాచారం, ముత్తన్నపేట, నరసింహులపల్లి, రామ్‌సాగర్
3 చీలాపూర్ క్లస్టర్: చిలాపూర్, రేగులపల్లి, పెరికబండ, గుండారం
4 బెజ్జంకి క్రాసింగ్ క్లస్టర్: బెజ్జంకి క్రాసింగ్, తిమ్మాయిపల్లి, గుగ్గిళ్ళ, గాగిల్లాపూర్
5, బేగంపేట్ క్లస్టర్: బేగంపేట్, వడ్లూర్, తలారివాని పల్లి, గూడెం
6 తోటపల్లి క్లస్టర్: తోటపల్లి, వీరాపూర్, దేవక్కపల్లి, లక్ష్మీపూర్
ప్రతి క్లస్టర్‌లో సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవుల కోసం నామినేషన్లు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే లోపలికి ప్రవేశం ఉన్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ స్పష్టం చేశారు.

# పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

**కరీంనగర్ తెలుగు వెలుగు, నవంబర్27**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**





గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు.

తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు.

ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.

నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# మార్గదర్శకాలను తప్పకుండ పాటించాలి





– హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు
– నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**కోరుట్ల, తెలుగు వెలుగు.**
ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. జిల్లాలోని కోరుట్ల మండలం మెహన్ రావుపేట గ్రామంతో పాటు మేడిపల్లి మండల కేంద్రం, కొండాపూర్, కల్వకోట, కట్లకుంట గ్రామాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ చూడాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న తరువాత అట్టి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్ట్ చేయాలన్నారు. నామినేషన్ ప్రక్రియను చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామన్నారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈయన వెంట తహసీల్దార్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

**నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ.............**
మండలంలోని అయిలాపూర్, పైడిమడుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ కేంద్రాల వద్ద ఎలాంటి అవంచనీయ సంఘటలు జరుగకుండా తగు చర్యలు తీయనుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కేంద్రాల సమీపంలో జనాలు గుమికూడకుండా చూడాలన్నారు. ఈయన వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సైలు చిరంజీవి, రాంచంద్రం, సిబ్బంది ఉన్నారు.

# మగ్గిడి దొంతపూర్ లలో బాల్యవివాలపై అవగాహన.

**ధర్మపురి తెలుగు వెలుగు, నవంబర్ 27**



ధర్మపురి మండల్ మగ్గిడి మరియు దొంతాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో మరియు జిల్లా పరిషత్ స్కూల్లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగిత్యాల నుండి జిల్లా బాలల పరి రక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి ఆరుట్ల రజిత కార్యాలయంలో గ్రామ ప్రజలకు మరియు గ్రామ పెద్దలకి మరియు స్కూల్ లోని పిల్లలకు బాలవివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.
బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరియు బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ HM ప్రభాకర్ గారు మరియు గ్రామ సెక్రటరీ శ్రీనివాస్ గారు అంగన్వాడి టీచర్ రజిత గారు మరియు సుమలత, సరిత, లక్ష్మి శిరీష గారు ఆశవర్కు, మహిళలు గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# దండేపల్లి మండలం నంబాలలో బాలిక దారుణ హత్య

– బావిలో మృతదేహం లభ్యం...



మంచిర్యాల (ఉమ్మడి ఆదిలాబాద్ వార్త బ్యూరో చీఫ్) అభం,శుభం తెలియని చిన్నారి రెండు రోజులుగా కనిపించడం లేదు...దీంతో పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు సైతం చేపట్టారు.అయితే అది కాస్తా విషాదంగా మారింది...ఆ చిన్నారి బావిలో శవమై తేలింది...
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన శనిగారపు మహన్విత (7 సంవత్సరాలు) అనే బాలిక సోమవారం రాత్రి తోటి పిల్లలతో కలిసి ఇంటి ముందు ఆడుకుంటోంది. చీకటి సమీపిస్తుండగా మిగతా పిల్లలంతా ఎవరి ఇళ్ళకు వాళ్లు వెళ్లిపోయారు.మహన్విత వెళ్లలేదు.తల్లిదండ్రులు అనుమానంతో ఇంటి చుట్టు పక్కల ఎక్కడ వెతికినా చిన్నారి కనిపించలేదు.దీంతో ఆమె తండ్రి శేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మూడు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే గురువారం వాళ్ళ ఇంటికి సమీపంలో గల బావిలో బాలిక మృతదేహం లభ్యం అయ్యింది.బాలికను హత్య చేసి బండ కట్టి బావిలో పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ దారుణ ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపింది.సమాచారం అందిన వెంటనే మంచిర్యాల ఏసిపి ప్రకాశ్,సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ తహసీనుద్దీన్ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఆ పాపను బలి తీసుకున్నదెవరు.. ఏం జరిగింది ? చిన్నారిని హత్య చేసే అవసరం ఎవరికి ఉందంటూ పోలీసులు విచారణ చేపట్టారు. చివరకు డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగి నిందితుల కోసం గాలిస్తున్నామని త్వరలో నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

తెలుగు-వెలుగు
శుక్రవారం నవంబర్ 28 2025

# కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే ఎన్నికల నిర్వహణ...

» సిద్దిపేట జిల్లా బిజెపి ఎన్నికల ఇంచార్జ్ మోహన్ రెడ్డి ఆరోపణ
» పార్టీ అభ్యర్థులను గెలిపించాలని శ్రేణులకు పిలుపు




**బెజ్జంకి, తెలుగు వెలుగు,**
స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, సకాలంలో ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాలలో పాలన అస్తవ్యస్తమై సమస్యలతో నిండిపోయిందని, కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల కోసమే రాష్ట్ర సర్కార్ గ్రామపంచాయతీ ఎన్నికలకు తెరలేపిందని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ఎన్నికల ఇన్చార్జి గంగాడి మోహన్ రెడ్డి ఆరోపించారు. గురువారం బెజ్జంకి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పాలనపై రేవంత్ సర్కార్ కు పట్టులేదని కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే మూడు వేల పైచిలుకు కోట్ల రూపాయల కోసమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలపై ప్రేమ వలకబోస్తున్నట్లు పంచాయతీ ఎన్నికలకు తెరలేపిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా పల్లెలు ప్రగతికి నోచుకోలేదని గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు మినహా ఏ ఒక్క పని రాష్ట్ర సర్కారు చేయలేదని ఆయన ఆరోపించారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకొచ్చాడని మునుముందు మరిన్ని పనులు చేపట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ఎన్ఆర్ఈజీఎస్ పనులు డంప్ యార్డులు, రైతువేదికలు, స్మశాన వాటికలు, అన్ని గ్రామాలలో సిసి రోడ్లు పూర్తి చేయడం జరిగిందని దీనిని కూడా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన కాతలో వేసుకోవాలని చూడడం సిగ్గుచేటని మోహన్ రెడ్డి ఆరోపించారు. బీసీలకు 42 శాతం ఇస్తానని ఆ వర్గాన్ని మోసం చేసిందని ఇప్పటికే కొన్ని జిల్లాలు కనీసం 20 శాతం రిజర్వేషన్లకు ఆ వర్గాలు నోచుకోలేదని తప్పులతడకగా రిజర్వేషన్ వ్యవస్థ ఉందని ఆయన ఆరోపించారు. ఏదేమైనప్పటికీ బెజ్జంకి మండలంలో బిజెపి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఇప్పటికే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏకగ్రీవమైన గ్రామాలకు 10 లక్షల నజరానా ఇస్తానని ప్రకటించారని హర్షం వ్యక్తం చేశారు. బండి సంజయ్ విద్యార్థులకు సైకిలను మోడీ కానుకగా పంపిణీ చేశారని, పేద విద్యార్థులకు 10వ తరగతి పరీక్ష ఫీజును తానే స్వయంగా భరించారని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ వల్లనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని నేటి యువత అన్ని సామాజిక వర్గాలు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కృషిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, గ్రామపంచాయతీలను స్వాధీనం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు సులభం అవుతుందన్న సంకేతాలు ప్రజల మనస్సులోకి వెళ్లాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొలిపాక రాజు పట్టణ బిజెపి అధ్యక్షుడు సంగ రవి, దొమ్మాటి రాములు సాన వేణు, సత్యం రామచంద్రం మల్లేశం, శ్రీనివాస్ వెంకటేశం, కిషన్ వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేస్తున్నారా ..జర జాగ్రత్త......




**బెజ్జంకి, తెలుగు వెలుగు,**
రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే ముందు కొన్ని ముఖ్యమైన అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. నామినేషన్ పత్రం సమర్పణ ప్రక్రియలో ఏ చిన్న పొరపాటు జరిగినా పత్రం తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రతీ అభ్యర్థి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**నామినేషన్ ముందు పరిశీలించాల్సిన ముఖ్యమైన అంశాలు:**

- అభ్యర్థి వయస్సు కనీసం 21 సంవత్సరాలు పూర్తై ఉండాలి.
- ఆయా నియోజకవర్గానికి చెందిన ఓటరు జాబితాలో పేరు తప్పనిసరిగా ఉండాలి.
- ఎస్సీ/ఎస్టీ/బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు కుల సర్టిఫికేట్ జతచేయాలి. నిర్దేశిత డిపాజిట్ రుసుం చెల్లించాలి.
- నేర చరిత్ర, ఆస్తులు, విద్యార్హతలు వంటి వివరాలతో కూడిన అఫిడవిట్‌ను ఇద్దరు సాక్షుల సంతకాలతో సమర్పించాలి.
- ఎన్నికల ఖర్చులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తానని డిక్లరేషన్ ఇవ్వాలి.
- ప్రతిపాదకుడు (ప్రపోజర్) అదే స్థానానికి చెందిన ఓటరు అయి ఉండాలి.

**నామినేషన్ పత్రంలో ఉండాల్సిన సంతకాలు:**
పార్ట్ 1 ప్రతిపాదకుని సంతకం
పార్ట్ 2 అభ్యర్థి సంతకం
పార్ట్ 3 అభ్యర్థి సంతకం
పార్ట్ 4 రిటర్నింగ్ ఆఫీసర్ సంతకం
పార్ట్ 5 (నామినేషన్ తిరస్కరణ కారణాలు): రిటర్నింగ్ అధికారి సంతకం
పార్ట్ 6 (రిసీట్లు): రిటర్నింగ్ అధికారి సంతకం

అలాగే అఫిడవిట్‌పై ఇద్దరు సాక్షుల సంతకాలు, అభ్యర్థి సంతకం ఉండాలి. ఎన్నికల ఖర్చుల డిక్లరేషన్‌పై కూడా అభ్యర్థి సంతకం తప్పనిసరి అని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధత కోసం సూచించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అధికారులు అభ్యర్థులను కోరారు.

# "రాజ్యాంగమే దేశంలో అత్యున్నత చట్టం"

– ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ కె. పట్టాభి రామారావు




భారత రాజ్యాంగం దేశంలో అత్యున్నత చట్టమని, పౌరులు రాజ్యాంగానికి కట్టుబడి ఉండి, దాని ఆదర్శాలను కొనసాగించాలని ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి డాక్టర్ కె. పట్టాభి రామారావు పిలుపునిచ్చారు. నవంబర్ 26న "భారత రాజ్యాంగ దినోత్సవం" సందర్భంగా 'యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా" ఆధ్వర్యంలో, "కొండూరు సరస్వతి మార్కండేయ (KSM) ఫౌండేషన్" సహకారంతో, సుబేదారి లోని యూనివర్సిటీ న్యాయ కళాశాలలో మూట్ కోర్ట్, వక్తృత్వం, వ్యాస రచన పోటీలను నిర్వహించింది. ఈ పోటీలకు యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి డాక్టర్ కె.పట్టాభి రామారావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు అనేక చట్టాలను, రాజ్యాంగాలను అధ్యయనం చేసి,మన దేశానికి అనుగుణమైన రాజ్యాంగాన్ని రూపొందించారని, రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, రాజ్యాంగ స్ఫూర్తిని ఆదర్శాలను కొనసాగించాలని ప్రసంగించారు. మరో ముఖ్య అతిథి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అనుభవించడంతోపాటు ప్రాథమిక విధులను కూడా తప్పనిసరిగా పాటించినప్పుడే
రాజ్యాంగ విలువలని కాపాడిన వారమవుతామని చెప్పారు. పౌరులు రాజ్యాంగ సూత్రాలకు
కట్టుబడిఉండాలని చెప్పారు. గౌరవ అతిథిగా హాజరైన ఫ్యాకల్టీ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవిద్యను అభ్యసించే విద్యార్థులు రాజ్యాంగం పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకొని రాజ్యాంగం యొక్క ఆదర్శాలను, ఆశయాలను కాపాడే వ్యక్తులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు మెమెంటోలు, లా బుక్స్ మరియు ప్రశంసా పత్రాలు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. వక్తృత్వ పోటీలో "లింగ న్యాయం
మరియు న్యాయపరమైన క్రియాశీలత" అనే అంశంపై నిర్వహించిన పోటీలో పి. శ్రుతి మొదటి స్థానంలో,చాందిని రెండవ స్థానంలో మరియు ఆర్. తేజస్వి మూడవ స్థానంలో నిలిచారు. "డిజిటల్ యుగంలో భారతదేశంలో గోప్యతా హక్కు" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో తౌరయ్య రాయన్
మొదటి స్థానంలో, పి. శ్రుతి రెండవ స్థానంలో, మరియు వి. శ్రీవల్లి ఆండాళ్ మూడవ స్థానంలో నిలిచారు.వి. చందనకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. అదేవిధంగా మూట్ కోర్ట్ పోటీలో 13 జట్లు పాల్గొనగా, మొదటి బహుమతిని ఆదర్శ లా కాలేజీకి చెందిన ఎ. సుధీర్,ఎం. సతీష్, బి. రంజిత్ లకు లభించింది. రెండవ స్థానంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా కళాశాలకు
చెందిన ఎన్. శివ, బి. కావ్య, జైనాబ్ ఫాతిమా, మూడవ స్థానంలో వి. శ్రీవల్లి ఆండాళ్, పి. శ్రుతి మరియు బి. వర్ష విజేతలలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బారసోసియేషన్ మాజీ అధ్యక్షులు మరియు %ఖూవీ% వ్యవస్థాపకులు కేపీ ఈశ్వర్ నాధ్, యూనివర్సిటీ అకడమిక్ విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్
కోల శంకర్, న్యాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ టి.సి. సుజాత, డాక్టర్ ఎస్. పద్మజ, కె. హరి ప్రసాద్,డాక్టర్ వై. ప్రభాకర్, డాక్టర్ జి. వేదశ్రీ, డాక్టర్ ఆర్. లక్ష్మణ్, డాక్టర్ చల్లా శ్రీనివాస్, డాక్టర్ మధు, బోధనేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అయోధ్య ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

– మద్యం మత్తు, రాత్రి చలితో మరణించి ఉండొచ్చని పోలీసుల అనుమానం

**పేట్ బషీరాబాద్, నవంబర్ 27: తెలుగు వెలుగు**
అయోధ్య ఎక్స్ రోడ్‌లో మిలన్ ధాబా సమీపంలో గురువారం ఉదయం ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిగా కనిపించిన ఘటన స్థానికులను కలవరపరిచింది. ఉదయం 9 గంటల సమయంలో రోడ్డు పక్కన ఓ వ్యక్తి పడి ఉన్నాడని వచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. విచారణలో మృతుడిని ఎంబడి మహేశ్ (39), తండ్రి రాజయ్యగా గుర్తించారు. మచిర్యాల జిల్లా, కన్నేపల్లి గ్రామానికి చెందిన ఆయన రెండు నెలల క్రితం పని నిమిత్తం హైదరాబాద్ వచ్చి గుండ్లపోచంపల్లి సాకేత్ ప్రణామమ్ విల్లాస్‌లో రాజేశ్వర్‌రావు ఇంట్లో కేర్‌టేకర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మహేశ్‌కు మద్యం అలవాటు ఉండడంతో, నవంబర్ 26 ఉదయం 10 గంటల సమయంలో అయోధ్య ఎక్స్ రోడ్‌లోని ఓ బార్‌కు వెళ్లి రోజంతా మద్యం సేవించినట్టు తెలుస్తోంది. సాయంత్రం సుమారు 8.30 గంటలకు బార్ నుండి బయటికి వచ్చిన అనంతరం మద్యం మత్తులో రోడ్డు పక్కనే పడిపోయినట్లు సీసీటీవీ పరిశీలనలో వెల్లడైంది. రాత్రంతా అక్కడే పడి ఉండటంతో చలి కారణంగా గానీ, మద్యం మత్తుతో అనారోగ్య సమస్యలు తీవ్రమై గానీ మరణించి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపించగా, పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లా అగ్రమగామిగా నిలిపిన ఘనత జగిత్యాల విద్యాధికారి కే రాము దే

– టి. ఆర్ . టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్



**జగిత్యాల తెలుగు వెలుగు, నవంబర్ 27**
తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లా అగ్ర గా మీగా నిలపడంలో జిల్లా విద్యాధికారి రాము పాత్ర ఎంతో ఉందని టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్ తెలిపారు.
10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జగిత్యాల జిల్లా ఉన్నత స్థానంలో నిలపడం 10వ తరగతి విద్యార్థులకు పర్యవేక్షణ తరగతుల్లో విద్యాధి కారి రాము గారి పర్యవేక్షణ ప్రధానోపాధ్యాయులకు వారి యొక్క ప్రోత్సాహం ఎంతో ఉందని ఫలితంగా జగిత్యాల జిల్లా 10వ తరగతి పరీక్షల్లో ఉన్నత స్థానంలో నిలిచిందని తుంగూరిసురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లాలో పాఠశాలలు సక్రమంగా నడుస్తున్నాయ ని ప్రశాంత వాతావరణం లో,ఒత్తిడి లేకుండా నడుస్తున్నాయని ,కస్తూర్బా గురుకుల విద్యాలయాలు మోడల్ స్కూల్స్ ఇతరత్రా సమావేశాలు బాగా జరుగుతున్నాయని రాష్ట్ర పరిశీలకుల పర్యవేక్షణలో ధ్రువీకరింపబండిందని సురేష్ తెలిపారు.

## బాధిత మహిళలకు బాసటగా, రక్షణ కవచంలా నిలిచేది 'సఖి



**జగిత్యాల తెలుగు వెలుగు, నవంబర్ 27**
జిల్లా మహిళాభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల్,గ్రామం గుంజపడుగు, ఇస్రాజ్ పల్లి మరియు రాఘవపట్నం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడానికి నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు హింస వ్యతిరేక దినోత్సవము (16 రోజుల అవగాహన కార్యక్రమాలు) జరుపుకుంటున్న సందర్భము లో ప్రతి కుటుంబంలో లేదా ప్రతి గ్రామంలో హింసను మౌనంగా భరిస్తున్నారు.
ఈ మౌనం భరించే కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయే విధంగా కూడా చేస్తుంది. మౌనము తో బాధ ను అనుభవించే వారికి మేమున్నాము అని తెలుపుతూ సఖి గురించి అలాగే మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181 కి కాల్ చేసి హింస నుండి ఉపశమనం పొందవచ్చని వారు కచ్చితంగా సఖి కేంద్రం అందించే 5 రకాల సేవలను ఉచితం గా 24/7 ఉపయోగించుకోవాలని తెలిపారు సఖి కేంద్రం నుండి గౌతమి, శారద, భాగ్యలక్ష్మి మరియు కార్యదర్శులు, సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎం,ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## కొడిమ్యాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ పోటీలు



**కొడిమ్యాల తెలుగు వెలుగు**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ప్రతిభ పోటీలు గురువారం నిర్వహించారు. ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ లో నిర్వహించిన ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి. లావణ్య బహుమతి ప్రధానం అందజేశారు. భాషపై పట్టు సాధించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎల్టా మండల కో ఆర్డినేటర్ గుండెటి రమణ, పి.డి. బీరయ్య , ఉపాధ్యాయులు దివ్య , రావు, సత్యానంద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రంగి చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్



**తెలుగు వెలుగు రుద్రంగి నవంబర్ 27**
సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మానాల ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను గురువారం జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆకస్మిక తనిఖీ చేశారు.
అనంతరం వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.చెక్ పోస్ట్ వద్ద త్రాగునీరు విద్యుత్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ ఎన్నికలకు సహకరించాలని కోరారు.అనంతరం నామినేషన్ వేసే ప్రక్రియను పరిశీలించారు.....

# మనిషిని మహెూన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే... పూలే

– పూలే బాటలో అందరికీ విద్య, సమానత్వం కోసం ఉద్యమిద్దాం!

**తెలుగు వెలుగు నవంబర్ 28:** కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణిచివేతలకు, వివక్షతకు గురైన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే. జ్యోతిరావు గోవిందరావు పూలే 19వ శతాబ్దానికి చెందిన గొప్ప సంఘసంస్కర్త , భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, ప్రప్రథమ సామాజిక తత్వవేత్త,జ్ఞానోదయుడు, ఆలోచనాపరుడు, సంఘ సేవకుడు, విద్యావేత్త మరియు మహారాష్ట్ర కు చెందిన రచయిత. కులవివక్ష, లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాడు. ముఖ్యంగా మహిళా విద్య మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం రూపు మాపడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే. సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు కుల వ్యవస్థను సవాలు చేయడానికి సత్యశోధక్ సమాజ్ అనే సంఘాన్ని స్థాపించారు. గాంధీ కంటే ముందుగానే మహాత్ముని గా జన నీరాజనాలు అందుకున్న విశిష్ట మూర్తి జ్యోతిరావు పూలే. ఆయన తన జీవితమంతా మహిళలకు విద్యాహక్కు కల్పించడంలో, బాల్యవివాహాలను అరికట్టడానికి కృషి చేశారు. పూలే సమాజాన్ని మూఢ నమ్మకాల నుంచి విముక్తి చేయాలన్నారు. ఏప్రిల్ 11, 1827 లో జన్మించిన పూలే నవంబర్ 28, 1890 లో 63 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఈ జీవిత ప్రయాణంలో మహిళల పురోగతికి ఆయన సాధించిన విజయాలు, చేసిన కృషి అనన్య సామాన్యమైనవి. ఇప్పుడంటే ఆడపిల్లలు పాఠశాలకు వెళ్తున్నారు. ఉన్నత విద్యకు విదేశాలకూ వెళ్తున్నారు .కానీ ఒకప్పుడు ఆ పరిస్థితి ఉండేది కాదు. ఆడపిల్ల పాఠశాలలో అడుగుపెడితే పాపంగా భావించేవారు. మహిళలు ఇంటి పనులకు, వంట పనులకే పరిమితమయ్యేవారు. వీటికి వ్యతిరేకంగా మాట్లాడితే సంఘం నుంచి బహిష్కరించేవారు. అలాంటి రోజుల్లో అణచివేతకు గురైన బడుగు






బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే. పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11 న జన్మించాడు. వారి కుటుంబం పూల వ్యాపారం చేసేది కాబట్టి 'పూలే' అనే ఇంటి పేరు వచ్చింది. జ్యోతిరావు పూలే చిన్నతనంలోనే తల్లిని కోల్పోయాడు. క్రైస్తవ మత బోధకులు ప్రారంభించిన పాఠశాలలో చదువుకున్నాడు. పాశ్చాత్య విద్య ద్వారా సమానత్వం, హేతువాదం వంటి అంశాలపై ప్రభావితమయ్యారు. తన 13వ ఏట సావిత్రిబాయి తో వివాహం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలోనే చదువు మానేయాల్సి వచ్చినా, తన భార్య సావిత్రిబాయి పూలేను చదువుకోడానికి ప్రోత్సహించి, ఆమెకు సహాయం చేశాడు. జ్యోతిబాపూలే తన బ్రాహ్మణ మిత్రుడు పెళ్లి ఊరేగింపులో పాల్గొన్నప్పుడు వాళ్ల కుటుంబ సభ్యులు చేసిన అవమానంతో తన జీవితం మలుపు తిరిగింది. పెద్దయిన తర్వాత సమాజంలోని కుల వివక్ష పై తనదైన అభిప్రాయాలు ఏర్పరచుకొని మిగిలిన వాళ్లకంటే తాము ఉన్నతులమన్న బ్రాహ్మణుల వాదనను ఖండించాడు. శూద్రులు, అతి శూద్రులు కలిసి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని పూలే కోరాడు. శతాబ్దాలుగా అణచి పెట్టబడి ఉన్న కింది కులాల గురించి ఆలోచించిన మొదటి నాయకుడు పూలే. సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం అంటూ ఆలోచించి, ప్రబోధించి దళిత వర్గాలను, బలహీన వర్గాలను జాగృతం చేసిన క్రియాశీలి పూలే. థామస్ పెయిన్ 1791 లో రాసిన రైట్స్ ఆఫ్ మెన్ అనే గ్రంథం చదవడం ద్వారా పూలే మానవ హక్కుల గురించి తెలుసుకున్నాడు. అమెరికా స్వాతంత్ర్య పోరాటం తనను ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలైన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపజేసింది. మహారాష్ట్రలో మత సంస్కరణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజులవి. మరోవైపు కుల వ్యవస్థ వ్యాపిస్తున్న కాలం కూడా అదే. అటు స్త్రీ విద్య పట్ల ఉన్న దురాచారాల నుంచి సమాజాన్ని విముక్తి చేయడానికి జ్యోతిబాపూలే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1848 వ సంవత్సరంలో పూణేలో అంటరాని కులాల బాలికల కోసం పూలే ఒక పాఠశాలను స్థాపించాడు. ఆయన భార్య సావిత్రిబాయి పూణేలో ప్రారంభించిన ఈ పాఠశాలలో మొదటి ఉపాధ్యాయురాలు. (భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే) అప్పుడు సమాజంలోని ఒక వర్గం దీనిని వ్యతిరేకించింది. 1851వ సంవత్సరంలో రెండు పాఠశాలను ఏర్పాటు చేశాడు. 1855 వ సంవత్సరంలో రాత్రి బడులు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశాడు. స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షతను జ్యోతిరావు పూలే విమర్శించాడు. 1864 లో గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి వితంతువుల గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. ఇటువంటి కేంద్రం స్థాపించడం దేశంలోనే మొదటిది. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించాడు. సత్యం సమానత్వం అన్న సూత్రాల ఆధారం గా నూతన సమాజాన్ని ఏర్పాటు చేయడానికి సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను పూలే స్థాపించాడు. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాల లాంటి వాళ్లు అని చెప్పాడు. హిందూ సమాజంలో అగ్రకులాల వారి బానిసలుగా బతుకుతున్న కింది కులాల వారిలో తమ బానిసత్వం పట్ల ఆయన చైతన్య రగిలించాడు. కుల వ్యవస్థను బానిసత్వంగా పరిగణిస్తూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా గులాంగిరి వంటి ఎన్నో పుస్తకాలు రాశాడు. నిమ్న కులాల వర్గాల్లో ఆత్మవిశ్వాసం ఆత్మ గౌరవం పెంపొందించే విధంగా జ్యోతిబాపూలే కృషి చేశాడు. ఆయన సామాజిక సేవకు గానూ 1888 లో ముంబై లో జరిగిన సమావేశంలో జ్యోతిరావు పూలే కు 'మహాత్మా' బిరుదు లభించింది. దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన పూలే 1890 నవంబర్ 28 న మరణించారు. తన జీవితాంతం సమానతలు లేని సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ జ్యోతిబాపూలే ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ నిలిచి ఉంటారు. పూలే సంస్కరణ ఉద్యమాల కారణంగానే నేడు మనదేశంలో బాలికలు చదువుకోగలుగుతున్నారు. సామాజిక, న్యాయం మేధో స్థాయిలో బానిసత్వం నుంచి ప్రజలను విడిపించే ఎన్నో ఉద్యమాలు ఆయన హయంలో పురుడు పోసుకున్నాయి. అవి ఈనాటికి ప్రతి రంగంలోనూ కొనసాగుతున్నాయి. పూలే ఆలోచనలు స్వాతంత్ర్య పోరాటంలోనూ భారతీయుల శక్తిగా మారాయి. ప్రజల్లో కొత్త ఆలోచనలు మొదలకు కారణమయ్యాయి. జ్యోతిబాపూలే భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన ఆదర్శాలు నేటి మహిళలను ముందుకు నడిపిస్తూనే ఉన్నాయి. తన జీవితాంతం అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ జ్యోతిబాపూలే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారు. మనిషిని మహెూన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని ప్రబోధించిన మహాత్మా జ్యోతిబాపూలే బాటలో మనమందరం ముందుకు నడుస్తూ అందరికీ విద్య, సమానత్వం కోసం ఉద్యమిద్దాం.

# యోగాతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుదల

– యోగా గురువు ఎలిగేటి కృష్ణ



**తెలుగు వెలుగు, ప్రతినిధి వేములవాడ** యోగాతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తితో పాటు శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుందని యోగా గురువు ఎలిగేటి కృష్ణ అన్నారు. గురువారం ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో ఒక్కరోజు యోగా శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు కృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం విద్యార్థులు యోగ, ప్రాణాయామాలు చేయడం ద్వారా జీర్ణ వ్యవస్థ, ఏకాగ్రత మెరుగుపడడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు యోగ శిక్షణ అందించడం వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక పెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్. తిరుపతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు, ప్రతినిధి వేములవాడ** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేకువజామున వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని అ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయం : సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**తెలుగు వెలుగు, ప్రతినిధి జమ్మికుంట:నవంబర్ 27** వ్యవసాయ పరిశోధనలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సేవలు ప్రశంసనీయం అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు.
చొప్పదండి మండల రైతులతో కలిసి ఆయన జమ్మికుంట ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి శాస్త్రవేత్తలతో సమావేశమయ్యారు. పురాతన దేశీయ వరి వంగడాల ప్రదర్శన, జీవవనరుల సంరక్షణ కేంద్రం, సహజ వ్యవసాయం ప్రాజెక్టులపై వివరాలు తెలుసుకున్నారు. గడిచిన సంవత్సరం నుంచి 1,483 మంది రైతుల పొలాలలో సహజ వ్యవసాయాన్ని ప్రవేశపెట్టామని, రాబోయే రెండు సంవత్సరాల్లో 10 వేల ఎకరాల్లో 6 వేల మంది రైతులతో సహజ వ్యవసాయాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కేవీకే శాస్త్రవేత్తలు తెలిపారు. రసాయన గ్రోత్ ప్రమోటర్లకు బదులుగా చేపల వ్యర్థాలు, మజ్జిగ, బెల్లంతో తయారుచేసిన సహజ గ్రోత్ ప్రమోటర్ మంచి ఫలితాలు ఇస్తోందని వివరించారు.
ఆవు మూత్ర సేకరణ కోసం తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్యాంక్‌ను రైతులకు చూపించిన శాస్త్రవేత్తలు, దీన్ని సహజ కీటకనాశిని గ్రోత్ ప్రమోటర్ తయారీలో విజయవంతంగా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ సిబ్బందికి నిరంతర శిక్షణలు అందిస్తూ సమర్థ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని సీనియర్ శాస్త్రవేత్త వెంపటేశ్వరరావు తెలిపారు.
కేవీకే మార్గదర్శకత్వంలో అనేక మంది రైతులు జాతీయ అవార్డులు సాధించడాన్ని సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్‌ను ఆరు రెట్లు పెంచడం, ఎరువుల సబ్సిడీని మూడింతలు చేయడం ద్వారా రైతులపై భారం తగ్గించిందని ఆయన చెప్పారు. రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీకే మత్స్య విభాగ శాస్త్రవేత్త జి. ప్రభాకర్, ప్రోగ్రాం అసిస్టెంట్ కే. సుప్రజ, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములుగూరి సమ్మి రెడ్డి, రైతులు మొగిలి మహేష్, రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, కాయిత సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలిదాం..





**తెలుగు వెలుగు, ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 27:** పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూర్ జెడ్పీహెచ్ఎస్ లో బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చునని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా.దయా అరుణ అన్నారు. పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై అవగాహన కల్పించారు. లింగ వివక్షత, బాలల హక్కులు, ఉన్నత విద్య, ఫోక్సో చట్టం, సఖి సేవలు, టోల్ ఫ్రీ నంబర్లు – 1098, 181, 112, 144567, 155326 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుమతి, అంగన్వాడి సూపర్వైజర్ సువర్ణ, టీచర్లు, ఎ ఎన్ ఎం, ఆశాలు, పంచాయతీ కార్యదర్శి, షి టీమ్ కానిస్టేబుల్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో సుందరీకరణ పనులకు మరిన్ని నిధులు కేటాయిస్తామని ప్రణవ్

**తెలుగు వెలుగు, ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 27** హుజురాబాద్ పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టిన వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం పరిశీలించారు. మోడల్ చెరువులో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, విశాల విస్తీర్ణం కలిగిన మోడల్ చెరువు ఇన్ని రోజులు అభివృద్ధిని చూడకపోవడం దురదృష్టకరమన్నారు. గత పాలకులు గొప్ప పరిపాలన చేశామని చెప్పుకుంటూ కూడా చెరువును నిర్లక్ష్యం చేయడం ప్రజలు గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.
తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. పిల్లలకు వినోదం, ప్రజల ఆహ్లాదం కోసం ప్రత్యేకంగా చిల్డ్రన్ పార్క్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్టు పేర్కొన్నారు. చెరువుకు చేరుకోవడాన్ని ఇబ్బందిగ ఉన్న పిచ్చిమొక్కలను కూడా గత పాలకులు తొలగించలేదని ప్రశ్నించారు.





మోడల్ చెరువుతో పాటు గంగోనికుంట చెరువును కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసిన ప్రణవ్, హుజురాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత పాలకులు అభివృద్ధి కంటే బురద చల్లే రాజకీయాలపైనే దృష్టి పెట్టారని విమర్శించారు.
ఈ పరిశీలన కార్యక్రమంలో హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.


# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపన్యాస పోటీలు



**తెలుగు వెలుగు, ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 27:** ఆంగ్లం సబ్జెక్ నైపుణ్యం పెంపొందేందుకు ఎల్టా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పలు పోటీలు నిర్వహించారు. రామగుండం మండల స్థాయిలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు ఒలింపియాడ్ కంప్రెహంట్షన్ ప్యాసేజెస్, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లా ఎల్టా స్థాపకులు గడ్డం జగదీశ్వర్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ఆంగ్లం సబ్జెక్ నైపుణ్యం పెంపొందేందుకు, పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించేందుకు, ఆంగ్లం నైపుణ్యాలు పెంపొందించే వివిధ రకాల పరీక్షంశాలు ఉపయోగ పడుతాయన్నారు. విద్యార్థుల్లో ఆంగ్లం అంటే భయం పోగొట్టడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. మండల విద్యాధికారి జి.మల్లేష్ ఎల్టా చేపట్టిన కార్యక్రమం, సేవలు కొనియాడారు. విద్యార్థులు మాట్లాడిన పుస్తక పఠనం ఉపయోగాలు, విద్యా నేర్చుకోవడంలో టెక్నాలజీ అందిపుచ్చుకొనే విధంగా మాట్లాడిన ఉపన్యాసాలు.. జీవిత ఆశయాలు, సోషల్ మీడియా వల్ల అనర్థాలు అంశాలపై మాట్లాడిన ఉపన్యాసాలు బాగున్నాయన్నారు. ఈ పోటీలలో మండలం నుంచి జిల్లాకు ఎంపికైన యోగేశ్వరీ, ఇబ్రహీం, నువీద్, అక్షరలను అభినందించారు. జిల్లాకు ఎంపికైన విద్యార్థులకు డి.సి.ఇ.బి. కార్యదర్శి హనుమంతు, ఎం.ఇ.ఓ.లు మల్లేష్, రాజయ్య, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు జయరాజ్ , ఎల్టా మండల కోఆర్డినేటర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఆంగ్లం ఉపాధ్యాయులు సునీత, సత్యనారాయణ, ఉమామహేశ్వర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

– రుద్రంగి ఆర్ఓ కేంద్రం పరిశీలన
అధికారులకు పలు సూచనలు



**తెలుగు వెలుగు, ప్రతినిధి వేములవాడ** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దులో రుద్రంగి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం రుద్రంగి లో ఏర్పాటు చేసిన ఆర్ఓ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ పుష్ప లత, ఎంపీడీఓ నటరాజ్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి ని కలిసిన యువజన నాయకులు మహమ్మద్ రహమతుల్లా



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
హనుమకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నూతనంగా నియమితులైన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని, కాంగ్రెస్ యువజన నాయకులు మహమ్మద్ రహమతుల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డీసీసీ పదవుల్లో సామాజిక న్యాయం కల్పించిన సీఎంకు కృతజ్ఞతలు

» ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
డీసీసీ పదవుల్లో సామాజిక న్యాయం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహనాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ, ఎస్సీ,ఎస్టీలకు సమ న్యాయం పాటించే విధంగా చూడాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో సీఎంకు విజ్ఞప్తి చేశారు. బహుజనులకు సర్పంచ్ ఎన్నికల్లో పెద్దపీఠ వేసి వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మంత్రివర్గంలో లంబాడీలకు స్థానం కల్పించి బహుజన వర్గాలకు సమన్యాయం చేస్తున్నాననే నమ్మకాన్ని కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్దంగా అమలు చేయాలని అన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన జనగామ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నేతలు






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన లకావత్ ధన్వంతి కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని వర్గాల నాయకులను కలుపుకొని పోవాలని తెలిపారు. జిల్లాలో పార్టీ పటిష్టానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామం నుండి మాజీ వైస్ ఎంపిపి కొండబోయిన కిరణ్ కుమార్, కొండబోయిన కేకే రాములు, నర్సిరెడ్డి తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు వెంకట్రాంండ్డి ని కలిసిన రాహత్ పర్వీన్, జమీరుద్దీన్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని,.తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాహత్ పర్వీన్ 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి మొహమ్మద్ జమీరుద్దీన్ వరంగల్ డిస్ట్రిక్ట్ మైనారిటీ వైస్ చైర్మన్, హనంకొండ వరంగల్, 11వ డివిజన్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన ప్రజాతంత్ర ఆలోచన వేదిక నేతలు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో బుధవారం కేటీఆర్ ప్రయాణించిన కాన్వాయ్ లోని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి గాయాల య్యాయి. గురువారం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న కె శ్రీనివాస్ రెడ్డి ని ప్రజాతంత్ర ఆలోచన వేదిక ఫౌండర్ తుపాకుల దశరథం, కన్వీనర్ పింగళి అశోక్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా.., హనుమకొండకు చేరుకున్న క్రమంలో కేటీఆర్ కాన్వాయ్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయని, అతని పరిస్థితి ఏం బాగోలేదని, ఇంకా మెరుగైన చికిత్స అందించాల్సిన అవసరం ఉందని, అతని పరిస్థితి ఇప్పుడే ఏం చెప్పలేమని, వైద్యులు తెలిపిన సందర్భాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సంఘటనకు కేటీఆర్ కాన్వాయ్

# నేడు నిట్ లో 23వ స్నాతకోత్సవం

» ముఖ్య అతిథిగా మైక్రాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఎం.డి. ఆనంద్ రామమూర్తి
» ప్రెస్ మీట్ లో డైరెక్టర్ విద్యాధర్ సుబుధి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ తన 23వ స్నాతకోత్సవాన్ని నేడు శుక్రవారం వరంగల్ నిట్ లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ లో నిర్వహిస్తామని గురువారం మీడియా సమావేశం లో నిట్ డైరెక్టర్ విద్యాధర్ సుబుధి వెల్లడించారు. 23వ స్నాతకోత్సవానికి మైక్రాన్ టెక్నాలజీ ఆపరేషన్స్ ఇండియా ఎల్ ఎల్ పి, మైక్రాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ రామమూర్తి ముఖ్య అతిథిగా హాజరవుతారని, హైదరాబాద్‌లోని సైయంట్ లిమిటెడ్ వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఐఐటి, రూకీ ఐఐటి గవర్నర్ల బోర్డు చైర్‌పర్సన్ డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, రక్షణ పరిశోధన, అభివృద్ధి శాఖ కార్యదర్శి, రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్ గౌరవ అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ముఖ్య అతిథి, గౌరవ అతిథులు, డైరెక్టర్, గవర్నర్ల బోర్డు సభ్యులు, రిజిస్ట్రార్, ఇన్స్టిట్యూట్ సెనెటర్లతో కూడిన విద్యా ఊరేగింపు రాకతో స్నాతకోత్సవ వేడుక ప్రారంభమవుతుందన్నారు. అతిథుల సామర్థ్యాలు, వారు అందుకున్న ఉన్నత శిఖరాలు, మెడల్స్ గురించి నిట్ డైరెక్టర్ విద్యాధర్ సుబుధి వివరించారు. ముఖ్య అతిథి, గౌరవ అతిథుల నుండి వచ్చిన అంతర్దృష్టులు, అనుభవాలు మన గ్రాడ్యుయేట్లు, విద్యావేత్తలకు అమూల్యమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని, ప్రేరణ, జ్ఞానానికి మూలంగా పనిచేస్తాయని, తదుపరి తరం నాయకులు, ఆలోచనాపరులకు స్ఫూర్తినిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ స్నాతకోత్సవంలో మొత్తం 1913 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నారని, వీరిలో 953 మంది బి.టెక్ విద్యార్థులు, 556 మంది ఎం.టెక్ విద్యార్థులు, 149 మంది ఎం.ఎస్సీ విద్యార్థులు, 38 మంది ఎంబీఏ విద్యార్థులు, 56 మంది ఎంసిఎ విద్యార్థులు, 142 మంది పిహెచ్‌డి స్కాలర్లు, బి.ఎస్సీ, బి.ఎస్సీ (ఆనర్స్), ఇంజనీరింగ్‌లో పిజి డిప్లొమా వంటి 19 ఎగ్జిట్ డిగ్రీలు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్‌లో ని ప్రతి బ్రాంచ్‌లో, బి.టెక్ తరగతిలో టాపర్‌కు రోల్ ఆఫ్ ఆనర్ గోల్డ్ మెడల్, మొత్తం మీద టాపర్‌కు డైరెక్టర్ గోల్డ్ మెడల్ ప్రదానం చేస్తారని, ఈ సంవత్సరం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుండి పాలచర్ల శ్రీ సత్య నవీన్, అన్ని బి.టెక్ ప్రోగ్రామ్‌లలో టాపర్‌గా డైరెక్టర్ గోల్డ్ మెడల్‌ను అందుకుంటారని పేర్కొన్నారు. అదేవిధంగా, అన్ని ఎం.టెక్ ప్రోగ్రామ్‌లలో టాపర్‌గా నిలిచినందుకు కొండా శౌర్య డైరెక్టర్ గోల్డ్ మెడల్‌ను అందుకుంటారని, ఎంబీఏ, ఎంసిఎ, ఎంఎస్సీ ప్రోగ్రామ్‌లలో టాపర్‌గా నిలిచినందుకు రోహన్ గుప్తా డైరెక్టర్ గోల్డ్ మెడల్‌ను అందుకుంటారని, ఇంకా, మీర్ రెహమాన్ ఉత్తమ బి.టెక్ ప్రాజెక్ట్ అవార్డును, ఆయేషా డాంగే ఉత్తమ ఎం.టెక్ డిసర్టేషన్ అవార్డును, డాక్టర్ నిఖిల్ భరత్ ఉత్తమ పిహెచ్‌డి థీసిస్ అవార్డును అందుకుంటారని వివరించారు. ఈ విలేఖరుల సమావేశంలో నిట్ రిజిస్ట్రార్ ఎస్ కె. మెహతా, అకడమిక్ డీన్ సి.హెచ్. వెంకయ్య చౌదరి, పిఆర్ఓ ప్రొఫెసర్ డాక్టర్ కార్తీక్ బాలసుబ్రమణ్యం, ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి న్యాయవాది అనునిత్య విద్యార్థిగా కొనసాగాలి..

» వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్‌లో న్యాయ అవగాహన సదస్సు
» సుధీర్ వలుస






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కోర్టు ప్రాంగణంలోని అంబేద్కర్ అసోసియేషన్ హాలులో ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న హైకోర్టు సీనియర్ న్యాయవాది డా.మోక్ష కళ్యాణ్ రామ్ అభిరాముల, న్యాయవాదులకు సంబంధించిన పలు కీలక చట్టాలపై వివరణాత్మకంగా మాట్లాడారు. సదస్సులో పాస్‌పోర్ట్ చట్టం, 1967, విదేశీయుల చట్టం, 1948, చిట్ ఫండ్స్ చట్టం, 1982, క్రమబద్ధీకరించని డిపాజిట్ పథకాల నిషేధ చట్టం, 2019, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థల డిపాజిట్దారుల రక్షణ చట్టం, 1999, తెలంగాణ రాష్ట్ర పాన్ బ్రోకర్ల చట్టం, 2002 వంటి చట్టాలను వారు ఎంతో ఓపికగా ప్రాక్టికల్ కోణంలో వివరించారు. ఈ చట్టాల కింద ఇటీవల వెలువడిన కేస్ లాలు, అమలు విధానం గురించి విశ్లేషణాత్మక అవగాహన అందించారు. న్యాయవాదులు అడిగిన పలు ప్రశ్నలకు తగు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్ మాట్లాడుతూ, “నేటి న్యాయవాద ప్రాక్టీస్‌లో ప్రతి న్యాయవాది సమగ్ర అవగాహన కలిగి ఉండాల్సిన అత్యంత కీలకమైన చట్టాలు ఇవి. అంతేకాకుండా ఎవరైతే ఏపిపిఓ పరీక్షలు వ్రాయబోతున్నారో వారికి ఈ తరగతి అత్యంత ఉపయోగకరమంటూ,ప్రతి న్యాయవాది అనునిత్య విద్యార్థిగా కొనసాగాలంటూ, ఇతర న్యాయవాదులకు సైతం నిత్యం కోర్టుల్లో ఎదురయ్యే కేసుల్లో ఈ సెషన్ ఎంతో ఉపయోగ పడుతుందని, న్యాయవాది ఎదగడానికి పుస్తక జ్ఞానం మాత్రమే కాదు, ఈ విధమైన ఇంటరాక్షన్ క్లాసులు కేసులా డిస్కషనులు చాలా అవసరం” అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను బార్ తరపున తరచూ నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు విచ్చేసిన ముఖ్య అతిథి డా. మోక్ష కళ్యాణ్ రాముకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వరంగల్ బార్ కమిటీ వారిని శాలువాతో సత్కరించింది.ఈ సదస్సులో ఉపాధ్యక్షులు మైదం జయపాల్ ,ప్రధాన కార్యదర్శి డి రమాకాంత్ ,మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశికళ, గ్రంథాలయ కార్యదర్శి గుండా కిషోర్ , సీనియర్ ఈసి ఇజ్జగిరి సురేష్, సీనియర్ మహిళా ఈసీ కలకోట్ల నిర్మల జ్యోతి , ఈ సీ సభ్యులు మర్రి రాజు, పెద్ద సంఖ్యలో జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. యువ న్యాయవాదుల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.

# అందం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది

» డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో “స్టైల్ స్పెక్ట్రమ్”
» ప్రముఖ ఫ్రీలాన్స్ మోడల్ మేధారెడ్డి




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
ఫ్యాషన్ లో అందం కూడా ఒక భాగమేనని, అందం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ప్రముఖ ఫ్రీలాన్స్ మోడల్, డి ఆర్ ఎస్ 2016 పూర్వ విద్యార్థిని మేధారెడ్డి అన్నారు. డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో “స్టైల్ స్పెక్ట్రమ్” సృజనాత్మకత మరియు స్థిరమైన ఫ్యాషన్ యొక్క విద్యార్థుల ప్రదర్శన
హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి లోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ గురువారం “స్టైల్ స్పెక్ట్రమ్” ను నిర్వహించింది, ఇది దాని ఫ్యాషన్ స్టడీస్ విద్యార్థుల ఆవిష్కరణ మరియు కళాత్మకతను హైలైట్ చేసే స్ఫూర్తిదాయకమైన ఫ్యాషన్ ఈవెంట్. ఈ ప్రదర్శనలో 11 మరియు 12 తరగతుల వారి ప్రత్యేకమైన డిజైన్ ప్రాజెక్టులు ఉన్నాయి, ప్రతి ఒక్కటి సృజనాత్మకత, స్థిరత్వం మరియు సాంస్కృతిక ప్రేరణను మిళితం చేసే విభిన్న ఇతివృత్తాలను ప్రదర్శించాయి. గ్రేడ్ 11 విద్యార్థులు “ఫ్యాషియోనీర్” అనే పేరుతో వారి సేకరణను ప్రదర్శించారు, ఇక్కడ వారు 70% అసాధారణ, వ్యర్థ పదార్థాలు, 30% ఫాబ్రిక్‌ను మాత్రమే ఉపయోగించి దుస్తులను రూపొందించడానికి సవాలు చేయబడ్డారు. విభిన్న ఇతివృత్తాల నుండి ప్రేరణ పొంది, యువ డిజైనర్లు రోజువారీ, విస్మరించిన వస్తువులను అద్భుతమైన, ధరించగలిగే కళగా మార్చారు. పర్యావరణ స్పృహతో కూడిన ఫ్యాషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గ్రేడ్ 12 విద్యార్థులు పురాతన నాగరికతల నుండి ప్రేరణ పొందిన మంత్రముగ్ధులను చేసే సేకరణ “వింటేజ్ వీల్స్” ను ప్రదర్శించారు. వారి కప్పబడిన బృందాలు రోమన్, ఈజిప్షియన్, భారతీయ మరియు గ్రీకు దుస్తుల యొక్క చక్కదనాన్ని ప్రతిబింబిస్తాయి, చారిత్రక ఫ్యాషన్ సంప్రదాయాల యొక్క కాలాతీత అందం, అధునాతనతను సంగ్రహిస్తాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫ్రీలాన్స్ మోడల్, డిఆర్ఎస్ 2016 పూర్వ విద్యార్థిని మేధా రెడ్డి పాల్గొని, ఆమె ఫ్యాషన్ పరిశ్రమలో తన వృత్తిపరమైన ప్రయాణం నుండి విలువైన అంతర్దృష్టులను పంచుకుంది, విద్యార్థులు తమ సృజనాత్మకతను నమ్మకంగా మరియు ఉద్దేశ్యంతో అన్వేషించడానికి ప్రేరణనిచ్చింది. ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది, విద్యార్థుల సృజనాత్మకత, ఆవిష్కరణ మరియు ఫ్యాషన్ పట్ల మక్కువకు ప్రేక్షకులు తీవ్రంగా ఆకట్టుకున్నారని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ. వేణు గోపాల్ అన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

»వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 27**
త్వరలో నిర్వహింబడే గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గన్న ఈ సమావేశంలో ముందుగా త్వరలో మూడు విడతలు జరగబోయే పంచాయతీ ఎన్నికలను సజావు నిర్వహించేందుకు గాను తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, పోలీస్ స్టేషన్ వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధించిన స్టేషన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్దంగా పనిచేయాల్సి వుంటుందని. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. నామినేషన్ మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి వుంటుందని. సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడేవారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను బ్కెండోవర్ చేయాలని, ఎన్నికలు జరిగే గ్రామాలకు పోలీస్ అధికారులు నిరంతరం సందర్శిస్తూ ఎన్నికలను సజావుగా కొనసాగేందుకుగా స్థానిక గ్రామస్తులతో సమన్వయం చేసుకోవాలని. ప్రధానంగా ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండంతో పక్క జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది రావడం వుందడని, కావున ప్రస్తుతం మనకు అందుబాటులో వున్న పోలీస్ సిబ్బంది వినియోగించుకోని అధికారులు ఎన్నికల బందోబస్తు నిర్వహించుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్కెసెన్స్ కలిగిన అయుధ యజమానులు తమ తుపాకులను సమీప పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అనంతరం పెండిరగ్ కేసులు, నిందితుల అరెస్టులు, నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలు మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత,ఏ.ఎస్పీలు శుభం, చ్కెతన్య, అదనపు డిసిపిలు
రవి,ప్రభాకర్,బాలస్వామి,సురేశ్‌కుమార్,శ్రీ నివాస్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
శుక్రవారం నవంబర్ 28 2025

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నవంబర్ 29, 30 , డిసెంబర్ 1 తేదీలలో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 27**

కరీంనగర్ జిల్లా విద్యాధికారి శ్రీరాం మొదయ్య , అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి , ఇతర అధికారులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి వైజ్ఞానిక ప్రదర్శన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా సృజనాత్మకతకు మారుపేరని , విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టేటువంటి గొప్ప జిల్లా అని ప్రతి సంవత్సరం కరీంనగర్ జిల్లా నుండి జపాన్ వెళ్లడానికి ఎంపిక అవుతున్నారని హర్షం వ్యక్తం చేస్తూ ఈ సంవత్సరం కూడా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మార్గదర్శకమున జిల్లా స్థాయి బాల వైజ్ఞానికప్రదర్శన 2025 -26 సంవత్సరానికి , జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన 2024 25 సంవత్సరానికి ఘనంగా నిర్వహించడానికి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలను వేదికగా ఎంపిక చేసామని , అన్ని వసతులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరం కూడా కృషి చేయాలని చెప్పారు.

ఈ ప్రదర్శనకు మొత్తం 717 నమూనాలు నమోదు చేయడం జరిగిందని, ఇందులో నుండి 7 జూనియర్ & 7 సీనియర్ రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని , ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనకు 126 నమూనాలు నమోదు చేయబడినయని ఇందులో నుండి 13 నమూనాలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.

ప్రదర్శనకు వివిధ పాఠశాలల యజమాన్యాలు , ఉపాధ్యాయులు అందరు కూడా సహకరించి చక్కటి సమన్వయంతో విజయవంతం చేయాలని ఆహ్వానించారు.

అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్నటువంటి ప్రతి వేడుక విజయవంతంగా జరిగాయని తెలుపుతూ ఈ ప్రదర్శన కూడా చాలా గొప్పగా జయప్రదం కావాలని ఆకాంక్షించారు.

విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చాలా చక్కటి అవకాశం విశ్వాసంతో విద్యాసంస్థలకు ఇచ్చినందుకు జిల్లా పరిపాలనిధికారి పమేలా సత్పతి, కి ధన్యవాదాలు తెలియజేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల పక్షాన పాఠశాలను వేదికగా ఇవ్వడం జరిగిందని , ఈ వేదికగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి యొక్క ప్రతిభను చాటాలని సూచించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యాసంస్థల వారి తరఫున చేయుత అందిస్తామని వారికి ఎటువంటి లోటు రాకుండా చక్కటి ప్రదర్శనకు గొప్ప వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మెయిన్ థీమ్

అభివృద్ధి చెందిన భారతదేశం మరియు స్వయం సమృద్ధి భారతదేశం

సబ్ థీమ్స్

1. సుస్థిర వ్యవసాయం
2. వ్యర్థ పదార్థాల నిర్వహణ , ప్రత్యామ్నాయ మొక్కలు
3. హరిత శక్తి
4. అభివృద్ధి చెందుతున్న సాంకేతికత
5. వినోదపరితమైన గణిత నమోనాలు
6. ఆరోగ్యం , పరిశుభ్రత
7. నీటి సంరక్షణ , నిర్వహణ

ఈ మూడు రోజుల ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్, జిల్లా విద్యాధికారి కన్వీనర్ గా, జిల్లా సైన్స్ అధికారి కో కన్వీనర్ వ్యవహరిస్తారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కట్ట ఆనందం , డీసీఇబీ కార్యదర్శి భగవంత రావు , కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా అటల్ టింకరింగ్ ల్యాబ్స్ సమన్వయకర్త అనంత చార్య , మిల్కూరి శ్రీనివాస్ , జిల్లా ప్రణాళిక సమన్వయకర్త, పాఠశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుదల

**– యోగా గురువు ఎలిగేటి కృష్ణ**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

యోగాతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తితో పాటు శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుందని యోగా గురువు ఎలిగేటి కృష్ణ అన్నారు. గురువారం ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో ఒక్కరోజు యోగా శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు కృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం విద్యార్థులు యోగ, ప్రాణాయామాలు చేయడం ద్వారా జీర్ణ వ్యవస్థ, ఏకాగ్రత మెరుగుపడడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు యోగ శిక్షణ అందించడం వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక పెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్. తిరుపతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేకువజామున వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని అ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయం : సింగిరెడ్డి కృష్ణారెడ్డి






**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట:నవంబర్ 27**

వ్యవసాయ పరిశోధనలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సేవలు ప్రశంసనీయం అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు.

చొప్పదండి మండల రైతులతో కలిసి ఆయన జమ్మికుంట ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి శాస్త్రవేత్తలతో సమావేశమయ్యారు. పురాతన దేశీయ వరి వంగడాల ప్రదర్శన, జీవవనరుల సంరక్షణ కేంద్రం, సహజ వ్యవసాయం ప్రాజెక్టులపై వివరాలు తెలుసుకున్నారు. గడిచిన సంవత్సరం నుంచి 1,483 మంది రైతుల పొలాలలో సహజ వ్యవసాయాన్ని ప్రవేశపెట్టామని, రాబోయే రెండు సంవత్సరాల్లో 10 వేల ఎకరాల్లో 6 వేల మంది రైతులతో సహజ వ్యవసాయాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కేవీకే శాస్త్రవేత్తలు తెలిపారు. రసాయన గ్రోత్ ప్రమోటర్లకు బదులుగా చేపల వ్యర్థాలు, మజ్జిగ, బెల్లంతో తయారుచేసిన సహజ గ్రోత్ ప్రమోటర్ మంచి ఫలితాలు ఇస్తోందని వివరించారు.

ఆవు మూత్ర సేకరణ కోసం తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్యాంక్‌ను రైతులకు చూపించిన శాస్త్రవేత్తలు, దీన్ని సహజ కీటకనాశిని గ్రోత్ ప్రమోటర్ తయారీలో విజయవంతంగా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ సిబ్బందికి నిరంతర శిక్షణలు అందిస్తూ సమర్థ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని సీనియర్ శాస్త్రవేత్త వెంపటేశ్వరరావు తెలిపారు.

కేవీకే మార్గదర్శకత్వంలో అనేక మంది రైతులు జాతీయ అవార్డులు సాధించడాన్ని సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్‌ను ఆరు రెట్లు పెంచడం, ఎరువుల సబ్సిడీని మూడింతలు చేయడం ద్వారా రైతులపై భారం తగ్గించిందని ఆయన చెప్పారు. రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కేవీకే మత్స్య విభాగ శాస్త్రవేత్త జి. ప్రభాకర్, ప్రోగ్రాం అసిస్టెంట్ కే. సుప్రజ, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములుగూరి సమ్మి రెడ్డి, రైతులు మొగిలి మహేష్, రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, కాయిత సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలిదాం..





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 27:**

పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూర్ జెడ్పీహెచ్ఎస్ లో బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చునని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా.దయా అరుణ అన్నారు. పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై అవగాహన కల్పించారు. లింగ వివక్షత, బాలల హక్కులు, ఉన్నత విద్య, ఫోక్సో చట్టం, సఖి సేవలు, టోల్ ఫ్రీ నంబర్లు - 1098, 181, 112, 144567, 155326 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుమతి, అంగన్వాడి సూపర్వైజర్ సువర్ణ, టీచర్లు, ఎ ఎన్ ఎం, ఆశాలు, పంచాయతీ కార్యదర్శి, షి టీమ్ కానిస్టేబుల్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో సుందరీకరణ పనులకు మరిన్ని నిధులు కేటాయిస్తామని ప్రణవ్





**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 27**

హుజురాబాద్ పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టిన వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం పరిశీలించారు. మోడల్ చెరువులో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, విశాల విస్తీర్ణం కలిగిన మోడల్ చెరువు ఇన్ని రోజులు అభివృద్ధిని చూడకపోవడం దురదృష్టకరమన్నారు. గత పాలకులు గొప్ప పరిపాలన చేశామని చెప్పుకుంటూ కూడా చెరువును నిర్లక్ష్యం చేయడం ప్రజలు గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. పిల్లలకు వినోదం, ప్రజల ఆహ్లాదం కోసం ప్రత్యేకంగా చిల్డ్రన్ పార్క్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్టు పేర్కొన్నారు. చెరువుకు చేరుకోవడాన్ని ఇబ్బందిగ ఉన్న పిచ్చిమొక్కలను కూడా గత పాలకులు తొలగించలేదని ప్రశ్నించారు.

మోడల్ చెరువుతో పాటు గంగోనికుంట చెరువును కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసిన ప్రణవ్, హుజురాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత పాలకులు అభివృద్ధి కంటే బురద చల్లే రాజకీయాలపైనే దృష్టి పెట్టారని విమర్శించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపన్యాస పోటీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 27:**



ఆంగ్లం సబ్జెక్ నైపుణ్యం పెంపొందేందుకు ఎల్టా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పలు పోటీలు నిర్వహించారు. రామగుండం మండల స్థాయిలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు ఒలింపియాడ్ కంప్రెహంట్షన్ ప్యాసేజెస్, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లా ఎల్టా స్థాపకులు గడ్డం జగదీశ్వర్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ఆంగ్లం సబ్జెక్ నైపుణ్యం పెంపొందేందుకు, పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించేందుకు, ఆంగ్లం నైపుణ్యాలు పెంపొందించే వివిధ రకాల పరీక్షంశాలు ఉపయోగ పడుతాయన్నారు. విద్యార్థుల్లో ఆంగ్లం అంటే భయం పోగొట్టడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. మండల విద్యాధికారి జి.మల్లేష్ ఎల్టా చేపట్టిన కార్యక్రమం, సేవలు కొనియాడారు. విద్యార్థులు మాట్లాడిన పుస్తక పఠనం ఉపయోగాలు, విద్యా నేర్చుకోవడంలో టెక్నాలజీ అందిపుచ్చుకొనే విధంగా మాట్లాడిన ఉపన్యాసాలు.. జీవిత ఆశయాలు, సోషల్ మీడియా వల్ల అనర్థాలు అంశాలపై మాట్లాడిన ఉపన్యాసాలు బాగున్నాయన్నారు. ఈ పోటీలలో మండలం నుంచి జిల్లాకు ఎంపికైన యోగేశ్వరీ, ఇబ్రహీం, నవీద్, అక్షరలను అభినందించారు. జిల్లాకు ఎంపికైన విద్యార్థులకు డి.సి.ఇ.బి. కార్యదర్శి హనుమంతు, ఎం.ఇ.ఓ.లు మల్లేష్, రాజయ్య, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు జయరాజ్ , ఎల్టా మండల కోఆర్డినేటర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఆంగ్లం ఉపాధ్యాయులు సునీత, సత్యనారాయణ, ఉమామహేశ్వర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**– రుద్రంగి ఆర్ఓ కేంద్రం పరిశీలన అధికారులకు పలు సూచనలు**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దులో రుద్రంగి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం రుద్రంగి లో ఏర్పాటు చేసిన ఆర్ఓ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ పుష్ప లత, ఎంపీడీఓ నటరాజ్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని కరీంనగర్ పట్టణానికి చెందిన దంపతులు వసీం, ఐఫా మృతి చెందారు. చనిపోయిన మృతుల కుటుంబ సభ్యులను గురువారం వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్ పెల్లి వినోద్ రావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# వాకింగ్ స్టాండ్ అందజేత



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 27:**
గోదావరిఖని జవహర్ నగర్ లో నివాసం ఉండే కొమురయ్య గత కొద్దిగా కాలంగా అనారోగ్యంతో నడవలేక బాధపడుతునాడు. విషయం తెలుసుకున్న భరోసా సంస్థ నిర్వాహకురాలు నసీమా కొమురయ్యకు వాకింగ్ స్టాండ్ అందజేశారు. అదేవిధంగా కొమురయ్య త్వరగా కోలుకోవాలని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు, సరస్వతి పాల్గొన్నారు.

# మంథని నుండి అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు స్పెషల్ బస్సు ను వినియోగించుకోండి






**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 27**
మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా డిసెంబర్ నెల 4 తేదిన తమిళనాడులోని అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు మంథని డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడిపించనున్నట్లు డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ తెలిపారు. డిసెంబర్ నెల 2వ తేదీన సాయంత్రం మంథని బస్టాండ్ నుంచి బయలుదేరి కరీంనగర్, హైదరాబాద్ మీదుగా కాణిపాకం మరియు గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 3వ తేదీన రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 4వ తేదీన సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి 5వ తేదీన ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం బయలుదేరి కరీంనగర్ మీదుగా మంథని చేరుకుంటుందన్నారు. చార్జి ఒక్కరికి ఫుల్ టికెట్ రూ.5040 హాఫ్ టికెట్ రూ.3790 ఉంటుందని తెలిపినారు. టికెట్ బుకింగ్ కొరకు మంథని డిపో నందు గాని ఈ 9959225923 9948671514 నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధంగా డిజే వినియోగించారాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఎవరు కూల్చలేదు ముమ్మాటికీ నాణ్యత లోపమే

**- చెక్ డ్యాం వివాదంపై బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారం : ప్రణవ్**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 27**
జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, తనుగుల పరిధిలోని శంభునిపలి-గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతోందని, మరో నాలుగు-ఐదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ పూర్తి నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
బీఆర్ఎస్ నాయకులు నిజాలు తెలియక అబద్ధాల ప్రచారంలో నిమగ్నమై ఉన్నారనీ, ముఖ్యంగా కౌశిక్ రెడ్డి చేస్తున్న బోగస్ ప్రచారాలు ఆపాలని కోరారు. ఇసుక దందాలు, క్వారీలు మొదలుపెట్టింది గత పాలకులేనని, వారు అధికారంలో ఉన్నప్పుడు మానేరును కూడా చెరపట్టారని ప్రణవ్ ఆసహనం వ్యక్తం చేశారు.
చెక్ డ్యాం పేల్చారని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అసత్యమని ఖండించిన ప్రణవ్, "ఒక పటాకా పేలినా చుట్టుపక్కల గుర్తులు కనిపిస్తాయి. అలాంటిది చెక్ డ్యాం పేల్చారంటూ మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు కనీస ఆనవాళ్లు కూడా చూపడం లేదు" అని ప్రశ్నించారు. కాంక్రీట్‌కు, గుండు రాయికి తేడా కూడా తెలియని కౌశిక్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదమని మండిపడ్డారు.
2022లో కూడా ఇదే చెక్ డ్యాం కుంగిపోయిందని, విలాసాగర్, తనుగుల, మల్లారెడ్డిపల్లి, పెద్దపల్లి జిల్లాలోనూ నాసిరక నిర్మాణాలతో నాలుగు చెక్ డ్యాంలు కూలిపోయాయని గుర్తుచేశారు. కమీషన్ల కోసం నాసిరక నిర్మాణాలు చేపట్టడం వల్లే ఇలాంటి అనర్థాలు జరిగాయని ఆయన తెలిపారు.

**"నీటి పారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఇదేనా?" - ప్రణవ్ ప్రశ్న**

మాజీ మంత్రి హరీష్ రావు కౌశిక్ రెడ్డి మాటలకు లోనవడం దౌర్భాగ్యమని, ఆయనను రాజకీయాల నుంచి రాజీనామా దిశగా నెట్టింది కూడా కౌశిక్ రెడ్డేనని ప్రణవ్ వ్యాఖ్యానించారు. గంగుల కమలాకర్‌కు కూడా ఈ అంశంపై అవగాహన ఉన్నందుకే ఏమీ మాట్లాడలేదని చెప్పారు. గుంపుల రామభద్ర స్వామి సాక్షిగా బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు చేస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు.
బీఆర్ఎస్ పార్టీ అబద్ధాల ప్రచారంలో ఆస్కార్ అవార్డు పొందే స్థాయి ఉందని ప్రణవ్ ఎద్దేవా చేశారు.
ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ%-%మండల అధ్యక్షులు రమేష్, పరశు రామ్, మహిళా విభాగ నేతలు రేణుక, స్వప్న, సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి, ఆరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, దేశిని కోఠి, సదానందం, శివ, సలీం, శ్రీను, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గరపడ్డాయి

**- మా నాయకుడిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదు**
**- రాత్రులు మా నాయకుడితో మాట్లాడి..పగలు విమర్శిస్తున్నారు**
**- బీఆర్ఎస్ నేతలపై చంద్రగిరి శ్రీనివాస్ ధ్వజం**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీని ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గరపడ్డాయని, మా నాయకుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను విమర్శించే స్థాయి వేములవాడ బిఆర్ఎస్ నాయకులకు లేదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులైన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, చల్మెడ లక్ష్మీనరసింహారావు సైలెంట్ అయ్యారని, కొంతమంది స్థానిక బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని ఆది శ్రీనివాస్ పై విమర్శలు చేస్తున్నారని, రాత్రులు మా నాయకుడితో మాట్లాడి పనులు చేయించుకొని పగలు విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలపై ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తే, త్వరలోనే 144 మంది లబ్ధిదారులతో వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని, త్వరలోనే ఆ పార్టీ రాష్ట్రంలో కనుమరుగు కావడం ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, ఖమ్మం గణేష్, వస్తాద్ కృష్ణ, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, బింగి మహేష్, ఇప్పపుల అజయ్, ఫిర్ మహమ్మద్,అన్నారపు శ్రీనివాస్, నాగుల రాము, దూలం భూమేష్, కట్కూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలు సహకరించాలి

**-ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి**
**- సోషల్ మీడియా పై నిఘా కఠినతరం**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**
**- పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం**



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితె అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ పంచాయితి ఎన్నికలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎస్పి మాట్లాడుతూ...జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడతల్లో జరుగుతాయని, జరిగే ఎన్నికలకు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని ,ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్దంగా వ్యవహరించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం, నగదు, ఉచిత పంపిణీపై నిఘా ఉంచుతూ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి తనిఖిలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ అధికారులు తరచుగా పర్యటిస్తూ పరిస్థితులను నియంత్రణలో ఉంచాలని తెలిపారు. ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి ,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా గతంలో నేరాలకు పాల్పడిన నెరస్థులతో పాటు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు,రౌడి షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి, అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరం.**

గ్రామపంచాయితి ఎన్నికల సందర్భంగా జిల్లలో సోషల్ మీడియా పై నిఘా కఠినతరం చేసి విద్వేషాలు రేచ్చగోట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి , ఇన్స్పెక్టర్లు మొగిలి ,శ్రీనివాస్ , వీరప్రసాద్ , శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు , రవి , నాగేశ్వరరావు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ వైద్య శిబిర ఏర్పాటుకు సహకరించిన జిల్లా కలెక్టర్ కి టీఎన్జీవోల సంఘం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు.

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి.**





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 27**
కరీంనగర్ టీఎన్జీవోల సంఘ భవనంలో, తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో అపోలో రీచ్ ఆసుపత్రి, డిస్టిక్ మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్, వాసన్ ఐ కేర్ సౌజన్యంతో, తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి సారద్యంలో నిర్వహించబడింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు , ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్జీవోల సంఘం చేపట్టిన ఈ సామాజిక కార్యక్రమానికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.
ఈ ఆరోగ్య శిబిరంలో 300 మంది అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొని రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలు పొందారు.తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ
మహిళ ఆరోగ్యమే మహాభాగ్యం. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందిఅని ముఖ్యంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్కి చిరు ఉద్యోగులైనటువంటి అంగన్వాడీ హెల్పర్లకు , టీచర్లకు సంబంధించి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహించేందుకుగాను సహాయ సహకారమందించినందుకు గాను జిల్లా కలెక్టర్ కి తెలంగాణ ఎన్జీవోల సంఘం సదా కృతజ్ఞతగా ఉంటుందని అదేవిధంగా సహకార అందించినటువంటి డిఎంహెచ్వో , సిబ్బందికి , అపోలో రీచ్ ఆసుపత్రి సిబ్బంది, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి సిబ్బంది,కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులందరికీ, సహకరించిన వైద్య సంస్థలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ్ రావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి డిఎంహెచ్వో వెంకటరమణప్రోగ్రాం ఆఫీసర్ ఉమాశ్రీ, సనా నజవేరియా పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ , మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలితమేరీ, రమణ స్వరూపా లక్ష్మీ భాగ్యలక్ష్మి ఉర్మిళ అస్గర్ అలీ వాస్తవి గౌడ్ కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పంచాయతీ ఎన్నికలకు పూర్తయిన ఏర్పాట్లు

- 508 గ్రామపంచాయతీలు
- 4508 పోలింగ్ స్టేషన్లు
- వచ్చేనెల 11, 14,17 తేదీల్లో పోలింగ్



జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి వెల్లడించారు

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 508 గ్రామపంచాయితీలు, 4508 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, 27 నవంబర్ గురువారం నాడు మొదటి విడత నామినేషన్లను స్వీకరించడం జరిగిందని, తిరిగి 30 నవంబర్ న రెండవ విడత, 03 డిసెంబర్ న మూడవ విడత నామినేషన్లను స్వీకరించి, డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పంచాయితీ ఎన్నికలు జరిగిన అదే రోజు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లు దాఖలుకు పోటీదారునితో పాటు మరో ఇద్దరిని మొత్తం ముగ్గురిని మాత్రమే లోపలికి అనుమతిస్తారని, ఒకరు ఒక దానికి మాత్రమే పోటీ చేయాలని, ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి అ పంచాయితీలో, వార్డు మెంబెర్ అ పంచాయితీలోని వార్డు ఓటరు జాబితాలో పేర్లు నమోదై ఉండాలని, అలాగే పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పోటీదారు నామినేషన్ పత్రాలతో పాటు ఫోటో, క్యాస్ట్, బర్త్ సర్టిఫికేట్ మరియు ప్రత్యేకంగ బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. నామినేషన్ స్వీకరించిన చివరి రోజు మరుసటి రోజు పరిశీలన, అదేరోజు చెల్లుబాటైన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని, ఆ మరుసటి రెండు రోజులలో అప్పీళ్లను స్వీకరించి , ఆ తరువాత రోజు ఉపసంహరణ, అదే రోజు పోటీచేయు అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు.

నామినేషన్ జనరల్ అభ్యర్థి రూపాయలు 2000 , రిజర్వ్ (ఎస్సీ,ఎస్టీ,బీసీ) 1000, వార్డ్ మెంబర్స్ ఎస్సీ,ఎస్టీ,బీసీ 250, ఇతరులు 500 రూపాయల డిపాజిట్ చెల్లించాలని సూచించారు. గ్రామపంచాయితీ లలో 5000 నుండి అంతకన్నా కన్నా ఎక్కువ జనాభా ఉంటే 2 లక్షల 50 వేలు, తక్కువగా ఉంటే 1 లక్షా 50 వేలు, వార్డు మెంబర్లు జనాభా ఎక్కువ ఉన్న చోట 50 వేలు, తక్కువ ఉన్న చోట 30 వేలు ఎన్నికల ఖర్చుగా ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

సర్పంచ్ గా పోటీ చేసే వారికి మాత్రమే ప్రచార వాహనానికి అనుమతి ఉంటుందని, ఆ వాహనానికి తహసీల్దార్ అనుమతిని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు ఇప్పటికే జిల్లాలో 5 చోట్ల అక్బర్ పెట్ భూంపల్లి, ముస్త్యాల, తోటపల్లి, జెల్లేలగడ్డ, వంటి మామిడి (జిల్లా బార్డర్ ల వద్ద) ఎస్.ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాంప్లెట్, కరపత్రాలు, పోస్టర్ లను ప్రచురించినట్లయితే ఆ ప్రింటర్ల వివరాలను ప్రచురించాలని, దీనిని ఎక్స్పెండేచర్ రిజిస్టర్ లలో నమోదు చేయడం జరుగుతుందని, అదేవిధంగా స్టాటిస్టిక్స్ సర్వేలైన్ టీం కూడా క్షేత్ర స్థాయిలో ఎన్నికల ఖర్చులను పర్యవేక్షిస్తుందని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలను రెండురోజుల ముందుగానే అందించాలని సూచించారు. యునానిమస్ అయిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల పరిశీలకులు నిర్ధారించిన తరువాతే ప్రకటించడం జరుగుతుందని, నామినేషన్ వేసే ప్రతి చోట హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు లిస్ట్ వివరాలను జడ్పి, ఎంపిడిఒ, ఆర్డీఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సిపిఓ దశరథ్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాలకు అభివృద్ధి బాట

**గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మాత్రమే నిధులు ఇస్తుంది..**
**-బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**



పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయన నిర్మల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో బిజెపి కేడర్ కు సర్పంచ్ ఎన్నికలపై

అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు.గ్రామీణ రోడ్లు, పిఎం కిసాన్ నిధులు, మరుగుదొడ్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశాన వాటికల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు,కేంద్రం నిధులతోనే కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్య పరచాలని ఆయన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు.నరేంద్ర మోడీ సర్కార్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,రాబోయే రోజుల్లో కూడా గ్రామాల అభివృద్ధికి మరి నిధులు మంజూరు చేసి,అభివృద్ధి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శులు,నల్లా రవీందర్ రెడ్డి,యాతలం చిన్నారెడ్డి,కరిపే విలాస్ కుమార్,ఉపాధ్యక్షులు రమేష్,జిల్లా కార్యదర్శిలు మాదిరే శ్రీనివాస్, పుష్పూర్ నర్సిరెడ్డి,ఆత్మ నిర్భర్ భారత్ ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ పోల్సాని అనిల్ రావు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు

# అంబాల స్వప్న ఎల్కతుర్తి సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్

- గ్రామంలో తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం
- పక్కా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల
- యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు
- మహిళల కోసం స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ
- పౌర సేవలను డిజిటలైజేషన్ ద్వారా వేగవంతం చేయడం
- ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల బలోపేతం



ఎస్సీ రిజర్వేషన్ కేటగిరీకి చెందిన ఎల్కతుర్తి గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున అంబాల స్వప్న నామినేషన్ దాఖలు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారికి ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ అభ్యర్థి అంబాల స్వప్న మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ఎల్కతుర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నాను. ప్రజలు నాపై విశ్వాసం ఉంచి గెలిపిస్తే ఎల్కతుర్తి అభివృద్ధికి నిస్వార్థ సేవలు అందిస్తాను,"అనితెలిపారు.నామినేషన్ కార్యక్రమంలో ఎంఎంసీ మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇప్పట్లో పెళ్లి ముహూర్తాలు లేనట్టే



పెళ్లి చేసుకోవాలనుకునే జంటలకు గృహప్రవేశాలు ఇతర శుభకార్యాలు చేపట్టే వారికి ముహూర్తాల కష్టాలు మొదలయ్యాయి దాదాపు 3 నెలల వరకూ మంచి ముహూర్తాలే లేవంటున్నారు పండితులు

ఇందుకు కారణం శుక్ర మూఢమే. 2026 ఫిబ్రవరి 18 వరకూ మంచి రోజుల కోసం వేచి చూడాల్సిందేనని చెప్తున్నారు మార్గశిర శుద్ధ షష్ఠి నుంచి మాఘ మాసం బహుళ అమావాస్య వరకు అంటే నవంబర్ 26 నుంచి ఫిబ్రవరి 17 వరకూ 83 రోజులపాటు మౌఢ్యమి ఉంటుందని అప్పటి వరకూ శుభ ముహూర్తాలు లేవని పేర్కొన్నారు గురు%అ%శుక్ర గ్రహాలు సూర్యుడికి దగ్గరగా వచ్చే కాలాన్ని మూఢంగా పరిగణిస్తారు ఈ సమయంలో రెండు గ్రహాలు బలంగా ఉండవని అందుకే వివాహం నూతన గృహప్రవేశం విగ్రహ ప్రతిష్ఠలు వంటి కార్యక్రమాలు నిర్వహించరు కాగా తప్పనిసరిగా చేసే పనులు నిత్యకర్మలకు మూఢమి వర్తించదు ప్రతి సంవత్సరం మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండేవి ఫంక్షన్ హాళ్లు కమ్యూనిటీ హాల్స్ ఏవీ ఖాళీ ఉండేవి కాదు కానీ ఈసారి మాఘమాసంలో మూఢమి ఉండటంతో పెళ్లి ముహూర్తాలు కూడా లేక బుకింగ్స్ లేవని ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు వాపోతున్నారు పెళ్లి ముహూర్తం కోసం మూడు నెలలు ఆగాలి

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలోజాతీయ గీతాలాపన కార్యక్రమం “గీత విద్యాలయం లో నిర్వహించారు






బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గీత విద్యాలయం పాఠశాలలో జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు,సభ్యులు పాల్గొని స్థానిక గీత విద్యాలయం ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే వందేమాతర గీతాన్ని ఆలపింపజేశారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వందేమాతర గేయం భారతీయులందరికీ స్ఫూర్తినిచ్చిన గేయమని 1875లో బంకించంద్ర చటర్జీ దీని రాశాడని ఇప్పటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంవత్సరం పాటు కేంద్ర ప్రభుత్వము ఉత్సవాలను నిర్వహిస్తుందని ప్రతి భారతీయుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథ కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ నరేందుల శ్రీనివాస్ గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న తునికి అంజన్న ఆర్ఎస్ఎస్ వీరన్న బొందుకూరి శ్రీనివాస్ గీత విద్యాలయం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మరియు వారి ఉపాధ్యాయ బృందం ,అశోక్ రావు వద్దినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కిరణ్ కుమార్ ( జడ్జి)గారి అమ్మ నాగేశ్వరమ్మ పేరుతో మామిడి మొక్కను నాటారు!

**హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న......**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనిగాపురం సుబ్రమణ్యస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా సుబ్రమణ్య స్వామి దేవాలయం దాత శ్రీ. అనిల్ కిరణ్ కుమార్ జడ్జి అమ్మ ఈ మధ్యకాలంలోనే చనిపోయారు వారి జ్ఞాపకార్థంగా ఆలయ ఆవరణంలో ఒక మామిడి మొక్కను నాటారు.

**ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతూ........**

అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపుతో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద నిరంతరంగా అమ్మల పేరుతో మొక్కలు నాటించడం చాలా మంచి కార్యక్రమని అన్నారు.అలాగే మా అమ్మ పేరుతో మొక్కను నటించడం చాలా ఆనందంగా ఉందని ఎందుకంటే మా అమ్మ ఈ మొక్కలో జీవించి ఉంటారని మీరు కూడా మీ అమ్మల పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ కోసం మీ వంతు కృషి చేసిన వాళ్ళు అవుతారని తెలిపారు. అనంతరం వన ప్రేమికుడు దైద వెంకన్నను అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ చైర్మన్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జన్నారం మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ శ్రీనివాస్**






జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం జన్నారంలోని పొన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషలను పొనకల్ పట్టణ కేంద్రానికి పొన్కల్, ధర్మారం, జన్నారం గ్రామాలకు చెందిన పలువురు తరలివచ్చారు. వారు అధికారులను అడిగి వివరాలు తెలుసుకొని నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. జన్నారం మండలంలో నామినేషన్ల కేంద్రాన్ని ఆర్డిఓ శ్రీనివాస్ జన్నారం ఎస్సై అనూష నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.లింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు: ఎస్సై అనూష జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో ఆశావహులు నామినేషన్లు సమర్పించడానికి కేంద్రాలకు తరలివస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని కేంద్రాల వద్ద పోలీసులను నియమించామని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరిగిన తక్షణమే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

# హరీష్ రావు మాటలను వక్రీకరిస్తే సహించం..

**– రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 27:** మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి లేదా స్దానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సమాదానం చేప్పాలి కానీ స్దాయుని మించి మాజీ మంత్రి హరిష్ రావుపై పరుష పదజాలంతో తమ స్దాయుని మించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడి, హరిష్ రావు దిష్టి బోమ్మను దహనం చేయాడాన్ని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఖండించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, హరిష్ రావుని దూషించి దిషబోమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రామగుండానికి 800 మెగావాట్ల ధర్మల్ విద్యుత్ ప్లాంట్ కు 10 వేల 880 కోట్ల రూపాయలతో క్యాబినెట్ లో అమ్మెదం లభించడం విదితమేనని, ఎన్టీపీసీ 7 రూపాయలు ఒక యూనిట్ చోప్పున ప్లాంట్ నిర్మిసామంటే బయట మాకు 5 రూపాయలకే దోరుకుతుందని ప్లాంట్ నిర్మాణానికి 6 ఎళ్ల సమయం పడుతుందని అసెంబ్లీ లో సిఎం రెవంత్ రెడ్డి మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ 10 వేల 880 కోట్ల రూపాయలు తో ప్లాంటు నిర్మాణం అంటే ఒక్క యూనిట్ 8 రూపాయలు పడే అవకాశం ఉందని ఈ విషయంపై మాట్లాడినా మాజీ మంత్రి హరిష్ రావు దిష్టి బోమ్మను స్దానిక కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైంది కాదన్నారు. హరిష్ రావు దిష్టి బోమ్మ దహనం చేసిన వారిపై కేసు నమ్మెదు చేసి తగిన చర్యలు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణ వేణీ, బాదే అంజలి, గాధం విజయ, నాయకులు అచ్చె వేణు, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, జక్కుల తిరుపతి, మేడి సదానందం, ముద్దసాని సంధ్యా రెడ్డి, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, బుర్ర శంకర్, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, బాలరాజు, పద్మ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫైల్స్ వ్యాధిగ్రస్తులు నిర్భయంగా డాక్టర్లను సంప్రదించాలి.






**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ , నవంబర్ 27,** ఫైల్స్ వ్యాధిగ్రస్తులు నిర్భయంగా, నిస్సంకోచంగా వైద్యులను సంప్రదించాలని కూరపాటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. గురువారం రోజు ప్రపంచ ఫైల్స్ దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ కు ఫైల్స్ వ్యాధి పట్లఅవగాహన కల్పించారు. పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, అనంతరం పోస్టల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆహారపు అలవాట్ల మూలంగా మలబద్ధకం ఏర్పడుతుందని, అనంతరం ఫైల్స్ ఏర్పడతాయని అన్నారు. ఫైల్స్ వ్యాధి వచ్చినవారు నిర్భయంగా నిస్సక్కోచంగా డాక్టర్లను సంప్రదించాలని, సిగ్గు, బిడియంతో తమ బాధను చెప్పుకోకపోవడం వల్ల అవి పెరిగి ప్రాణాంతకమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ రామలింగారెడ్డి, బీసీఆజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, క్యాస ఉపేందర్, మార్త రవీందర్, ఆడెపు సూర్యం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మాటికి చెక్ డ్యామ్ పేల్చివేతే

**– మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 27** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల మానేరు వాగులో చెక్‌డ్యాం పేల్చివేత జరిగిందనే స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆరోపించారు. శుక్రవారం జమ్మికుంటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ ఘటనపై హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజేశ్వర్ రావు మాట్లాడుతూ%ౌ% "రైతులకు నష్టం కలిగించిన ఇసుక మాఫియా పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మా యువనాయకుడు,




ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని అన్నారు.
"ప్రణవ్ యిష్టం వచ్చినట్టు ప్రెస్ మీట్లు పెట్టడం కాదు. ఈ చెక్‌డ్యాం పేల్చివేతపై మీ ప్రభుత్వ డీ.ఈ, ఏ.ఈ ఇచ్చిన కంప్లైంట్‌కు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. తక్షణం కారణమైన వారిపై చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. లేకపోతే రైతుల కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని హెచ్చరించారు.
ఈ సమావేశంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, బిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షులు టంగుటూరి రాజకుమార్ జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ సర్పంచి బొద్దుల రవీందర్ మాజీ కౌన్సిలర్లు, భోగం వెంకటేష్ . గాజుల భాస్కర్. దయ్యాల శ్రీనివాస్. ములుగు దిలీఫ్. జుగురు సదానందం. వార్డ్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ మద్ది సంపత్ ఆకుల నారాయణ.పొనగంటి సందీప్ . శ్రీధర్. నవీన్ కుమార్ కొమ్ము నరేష్. ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..

**– ఖనిలో హరీశ్ రావు దిష్టిబొమ్మ దహనం**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 27:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావును కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో హరీశ్



రావు దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. రామగుండం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మొక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఈ ప్రాంతానికి పవర్ ప్లాంట్ తీసుకొస్తే ప్రెస్ మీట్ లో హరీశ్ రావు ఇష్టం ఉన్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. పవర్ ప్లంట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ హరీశ్ రావు మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందన్నారు. ఇకపై బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిపై, కాంగ్రెస్ పార్టీపై మాట్లాడితే సహించేది లేదన్నారు. బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపాల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, దీటి బాలరాజ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు చేసి ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100% సబ్సిడీ

**– బీసీలకు 90% ఇతరులకు 80 శాతం రాయితీ లభిస్తుందని తెలిపిన**
**– వ్యవసాయ విస్తీర్ణ అధికారి మజీద్**
**– లీవ్ ఫామ్ కంపెనీ అధికారి నిశాంత్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 27** మెదక్ జిల్లావెల్దుర్తి మండలంలో గంధం పోచమ్మ క్షేత్రంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేయడం జరిగింది. ఇకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణఅధికారి మజీద్ లీవ్ ఫామ్ కంపెనీ ఆఫీసర్ నిశాంత్ గ్రామ రైతులు వెన్నవరం మోహన్ రెడ్డి, చిత్తరంజన్ దాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీ అందిస్తుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుంది అన్నారు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలు కు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100% సబ్సిడీ కాగా బీసీలకు 90%, ఇతరులకు 80% రాయితీ లభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు కావున మండలంలోని ఆసక్తిగల రైతులు మరిన్ని విషయాల కొరకు ౦91 89777 92511 నెంబర్ కు ఫోన్ చేసి సంపాదించగలరని వారు తెలియజేశారు

# భీమేశ్వర ఆలయ భద్రతకై అదనపు సిబ్బంది నియామకం

**– సిబ్బందికి పలు సూచనలు చేసిన ఆలయ ఈవో ఎల్. రమాదేవి**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భద్రతా పరంగా ఎస్పీఎఫ్ సిబ్బందిని అదనంగా నియమించారు. ఇద్దరూ హెడ్



కానిస్టేబుళ్లతోపాటు పదిమంది కానిస్టేబుళ్లు గురువారం విధుల్లో చేరారు. కొత్తగా విధుల్లో చేరిన ఎస్పీఎఫ్ సిబ్బంది ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈఓ ఎల్. రమాదేవి సిబ్బందికి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, స్వామి వారి సన్నిధిలో విధులు శ్రద్ధగా, క్రమశిక్షణగా నిర్వహించాలని ఆలయ భద్రత పటిష్టత ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ కమాండెంట్ సి. జంగయ్య, ఎస్సైలు డి. తిరుపతిరెడ్డి, సిహెచ్. మహేందర్, ఆలయ పర్యవేక్షకులు నునుగొండ రాజేందర్, గొట్టం గిరి పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో కాంగ్రెస్ హవా... పలువురు నేతల భారీగా చేరిక

**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్, నవంబర్ 27** కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకూ పెరుగుతోంది. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ నాయకత్వానికి ఆకర్షితులై గురువారం రోజున గోపాలపూర్, శనిగరం, శంభునిపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ప్రణవ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలాపూర్ మండలంలో కాంగ్రెస్



పార్టీ గెలుపే లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు బీఆర్ఎస్ పదేళ్ల పాలన కంటే మెరుగ్గా ఉన్నాయని ప్రజలకు వివరించాలని సూచించారు.



గ్రామాల్లో ఏకగ్రీవానికి కృషి చేయాలని, ఏకగ్రీవం సాధించిన గ్రామాలకు ఎస్డిఎఫ్ నిధుల నుంచి రూ.20 లక్షల అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రణవ్ ఆశ్వాసం ఇచ్చారు. మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో

# పార్లమెంట్ సమావేశాలపై టిడిపి వ్యూహం

**పార్టీ ముఖ్యులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం రాజధాని అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రం నుంచి రావాల్సిన ప్రయోజనాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. మరోవైపు ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. దీంతో ఏపీలో అభివృద్ధికి కేంద్రం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి డిసెంబర్ 19వ తేదీతో ముగుస్తాయి.

# వెల్దుర్తి మండలం దామరంచ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు

**– కాంగ్రెస్ పార్టీలో చేరిక కండువాలను కప్పి ఆహ్వానించిన**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 27** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆవుల రాజిరెడ్డి స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు వేగంగా జరుగుతున్నాయి.నర్సాపూర్ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం దామరంచ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా 25 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యకర్తలు మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజాభిమానం సంపాదిస్తున్న కాంగ్రెస్ పార్టీ







నాయకత్వం పట్ల నమ్మకం ఏర్పడినందుకు పార్టీలో చేరినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గ్రామస్థాయిలో కాంగ్రెస్ బలాన్ని మరింత పెంచడం ప్రజలకు చేరువై అభివృద్ధి సంక్షేమ పరిరక్షణ అనే లక్ష్యాలతో అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.చేరికల కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దిశలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు విని తెలంగాణ రాష్ట్ర ప్రజలు విని రోజులు లేవని ఇకనైనా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పరిపాలనపై లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని కాలానుగుణం కాంగ్రెస్ పార్టీ కాలా వ్యాపార చేయకుండా పరిపాలనని పార్టీ పరువు ప్రతిష్ట కోసమైనా పరిపాలన సాగిస్తుందని ఆయన కొనియాడారు పక్షవాత పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని గత బి ఆర్ ఎస్ పరిపాలన 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అదోగతిగా పరిపాలన చేయడం కాకుండా అప్పల పాలు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం మని ఆయన ఎద్దన చేశారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన ప్రతి అభ్యర్థి గెలపొందడం ఖాయమని ఆయన జోషం చెప్పారు గత బి.ఆర్.ఎస్ పరిపాలన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నచ్చకపోవడంతోనే మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన కావాలని ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీకి విజయ కేతనం పాడిన తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను కించపరచకుండా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన సజావుగా సాగుతుందని ఆయన తెలియజేశారు స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుల మత విభేదాలు లేకుండా పార్టీ తరఫునుండి నిలబడిన సర్పంచ్ అభ్యర్థికి సహకరిస్తూ గెలుపు కోసం అందరం కృషి చేయాలని పత్రిక ముఖంగా అందరికీ తెలియజేస్తున్నానని తెలిపారు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456